Regd No. M 1118

సంపుటం 48 సంచిక 26

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 27-4-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
ప్రతివారమూ ప్రకటింపబడే
పొట్టికథలు, వ్యంగ్యచిత్రాలు
మీకు గిలిగింతలు పెడతాయి
విడువకుండా ప్రతివారము చదవండి.

లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.నుబ్బయ్యశెట్టి & సన్సు
బెంగుళూరు-2.

ఆర్జీరియా: తిరుగుబాటుచేసిన ఫ్రెంచిపారాట్రూపుదళాల అదృశ్యం

గెరిల్లా యుద్ధంకోసమై పర్వత ప్రాంతాల్లోకి వెళ్లినట్లు పదంతి

పదాతి సేనలోనూ, విమాన బలంలోనూ నిర్దయగా డిగాల్ వ్యతిరేకుల ఏరివేత

జనరల్ చాలే అరెస్టు: న్యాయమూర్తిచే నేరారోపణ

ఆల్జీరియర్స్, ఏప్రిల్ 27: గాలిస్టు వ్యతిరేకులైన తిరుగుబాటు శిక్షులను నిర్దయగా ఏరివేయటానికి అధికారులు చర్య తీసుకోవటం ప్రారంభించారు. రాత్రి 9 గంటలనుంచి నేడువజామువరకు కర్ఫ్యూ విధించబడ్డది.

ఆల్జీర్స్ తిరుగుబాటుకు మూలకందమనదగిన మాజీ జనరల్ మారిస్‌చాలేపై పారిస్‌లోని శాంటీ కారాగార డైరెక్టర్ కార్యాలయంలో నేడు నేరారోపణ ప్రారంభమైంది. తమపై జరిగిన యీ ఆరోపణలను జనరల్ చాలే కర్కశ మూసుకొని ఆలకించారు.

జనరల్ సలాన్ ఆత్మహత్య చేసుకున్నట్లు, తతిమ్మా ఇద్దరు సేనానులతోపాటు చాలే కూడా పరారైనట్లు నిన్న వార్తలు వచ్చాయి కాని యదార్థం కాదని ఇప్పుడు వెల్లడి అయింది.

ఆయనను యిక్కడికి తీసుకొని వచ్చిన 15 నిముషాలకు న్యాయమూర్తి హ్యానీతేరెట్ నేరారోపణ ప్రారంభించారు. న్యాయసమ్మతమైన ఆరోపణలేవీ లేకుండా జనరల్ చాలేసాయుధ తిరుగుబాటు లేవదీశారని న్యాయమూర్తి ఆరోపించారు.

ఆయనకు బహుశా మరణశిక్ష పడవచ్చునని భావిస్తున్నారు. జనరల్ చాలే, తన తరఫున వాదించటానికి న్యాయవాదిని ఎవరినీ యింకా ఎన్నుకోలేదు.

ఈ నేరారోపణ తరువాత అరగంట సేపటికి న్యాయమూర్తి తేరెట్ ఖైదు నుంచి వెళ్ళిపోయారు.

తమను తీసుకొనివచ్చిన ఒక సైనిక రవాణావిమానం మెట్లమీదినుంచి క్రిందికి దిగటంతో నే జనరల్ చాలేమోకాళ్లిమీద ఒక్కసారి కుప్పగూలిపోయారు. పారిస్‌కు దక్షిణంగా ఉన్న విల్లకూల్లా సైనిక విమానాశ్రయంలో పారాచూట్లతో ఒక సూట్‌కేసు పుచ్చుకొని, జనరల్ బాపై దిగారు. ఆయన అట్లాపడిపోవటంతోనే పోలీసులు గబగబా పరుగెత్తుకొని వెళి ఆయనకు ప్రథమ చికిత్సచేయించారు. పిమ్మట కారులో ఎక్కించుకొని పారిస్‌కు తీసుకొనిపోయారు.

చాలేకు లోగడ ప్రధాన పదాతి బలాధిపతిగాపనిచేసినవర్నల్ జాక్వెస్ డెబాయనూను గూడా పోలీసులు నిర్బంధించారు. అన్యాయుడు డిగాల్‌కు జనరల్ చాలేనుంచి ఒక జాబును తీసుకొని ఆయన నిన్ననే ఫ్రాన్స్‌కు చేరుకున్నారు.

ఈ తిరుగుబాటులో ప్రముఖ భూమికలు నిర్వహించిన మిగతా ముగ్గురిని అజీజ్ జెబ్రల్స్ రావుల్ సలాన్, ఆంద్రీ కెల్లర్, ఎడ్మండ్ జౌహాడ్-సమాచారం యింతవరకు తెలియలేదు.

ఫ్రెంచిమంత్రివర్గ సమావేశం

దేశాన్ని యావత్తూ ఊపివేసిన యీ ప్రతిష్టంభనపై యిప్పుడు యికముందు గూడా తాను ఉదహరించగల ప్రాథమిక పరిణామాలను గురించి అధ్యక్షుడు డిగాల్ ఫ్రెంచి మంత్రివర్గానికి నూచించి ఉన్నట్లు సమాచారశాఖ మంత్రి యమ్. లూయీ టెరినాయిర్ నేడు వెల్లడించారు.

ఈ ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం శ్రీ టెరినాయిర్ ఒక ప్రకటనను చదివారు. జనరల్ డిగాల్ సూచించిన పరిణామాలు ఏమిటో ఆయన వివరించలేదు.

గత కొద్దిరోజుల్లోను జరిగిన సంఘటనలను గురించి పరిస్థితిని అదుపులోకి తేవటాన్ని గురించి ప్రధాని మైకెల్ డెబ్రే మంత్రివర్గానికి నివేదించినట్లు శ్రీ టెరినాయిర్ తెలిపారు. ఇంకా యితర మంత్రులుగూడా యీ సమయం [illegible] వివరాలను వివరించారు.

తిరుగుబాటు వైఫల్యానికి కారణం

ఈ తిరుగుబాటు విఫలమైపోవటానికల కారణాలను వివరిస్తూ శ్రీ టెరినాయిర్ యింకా యీ విధంగా చెప్పారు, "ఆల్జీరియాను అంతటినీ పట్టుకోవాలనే ప్రయత్నంలో తిరుగుబాటుదారులు రిజర్వులో ఉన్న సాయుధ దళాలను తూర్పునుంచి పడమరకు మార్చారు.

ఈ సైనికదళాలు మినహా, యితర రంగాల్లో పనిచేస్తున్న సైన్యాలు వారికి లొంగిపోక ఎదురుతిరగటం సంభవించింది. కాని పథకాలు విఫలం కావటానికి యివి ఒక ప్రధాన కారణం."

15 గురు మితవాదుల అరెస్టు

తీవ్ర మితవాదులుగా తాము ఎరిగి ఉన్న 30 మందిపై పారిస్ పోలీసులు యీ ఉదయం దాడిచేసి 15 మందిని అరెస్టుచేశారు. ఇంతవరకు అలాంటి అనుమానితులు వందమంది దాకా అరెస్టయినారు.

ఆల్జియర్స్ నగరంలోని యూరోపియన్ వాడలో క్రమంగా మామూలు పరిస్థితి ఏర్పడుతున్నదని ఫ్రాన్స్‌సాయిర్ పత్రిక ఆలియర్స్ ప్రతినిధి తెలియజేశారు.

అయితే కూటిల్లాలలోను ప్రధాన రహదారులమీదను ఫ్రెంచిసైనికుల సాయుధ శకటాలు ఇంకా గస్తీ తిరుగుతూనే ఉన్నాయి.

ఫ్రెంచిమంత్రి శ్రీ రాబర్ట్ బురాక్ నేడు పారిసుకు చేరుకున్నారు.

ఆల్జీరియర్స్ నగరాన్ని స్వాధీనం చేసుకున్న ఫ్రెంచిసైన్యాలు ఆయనకు తీసుకొనివచ్చిన ఒక సైనిక రవాణావిమానం మెట్లమీదినుంచి క్రిందికి దిగటంతో నే జనరల్ చాలేమోకాళ్లిమీద ఒక్కసారి కుప్పగూలిపోయారు. పారిస్‌కు దక్షిణంగా ఉన్న విల్లకూల్లా సైనిక విమానాశ్రయంలో పారాచూట్లతో ఒక సూట్‌కేసు పుచ్చుకొని, జనరల్ బాపై దిగారు. ఆయన అట్లాపడిపోవటంతోనే పోలీసులు గబగబా పరుగెత్తుకొని వెళి ఆయనకు ప్రథమ చికిత్సచేయించారు. పిమ్మట కారులో ఎక్కించుకొని పారిస్‌కు



గోవాలో సరిహద్దు స్థావరంపై ముట్టడి: ఇద్దరు హతం

జాతీయవాదుల విజృంభణ ఫలితం

బెల్గామ్, ఏప్రిల్ 27: అజ్ఞాతవాసంలో వుండి స్వాతంత్ర్యోద్యమం సాగిస్తున్న గోవా జాతీయవాదులు ఒక సరిహద్దు స్థావరంపై అర్ధరాత్రి అకస్మాత్తుగా దాడి జరిపినారని, ఇద్దరు రక్షకులు నిహతులైనారని, మరి ఇద్దరు క్షతగాత్రులైనారని ఆజాద్ గోమంతక్ దళ్ ప్రతినిధి గతరాత్రి పి.టి.ఐ. విలేఖరికి తెలియజేశారు.

విముక్తికి కల్పించాయి.

ఆల్జీరియానుంచి ముగ్గురు సేనానుల నిర్గమనం

ఆల్జీయర్స్, ఏప్రిల్ 26: ఆల్జియర్స్ తిరుగుబాటు సమయంలో ముగ్గురు సేనానులు-జనరల్స్-ప్రదర్శించిన వైఖరి మూలంగా వారిని తిరిగి ఫ్రాన్సుకు పంపివేసినట్లు ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఈ తిరుగుబాటు ఫలితంగా ఫ్రెంచి సైన్యంలో ఇద్దరు మరణించటము 10 మంది గాయపడటము జరిగిందన్నారు

అధ్యక్షుడు బోర్గిబా హారం

ట్యూనస్, ఏప్రిల్ 26: ఆల్జీరియా తిరుగుబాటు విఫలమైనందుకు తౌసెంతో ఈ 'తిరుగుబాటులో పాల్గొన్న కొన్ని సార్రాట్రూప్ దళాలవారు యింతవరకు చిక్కనేలేదు. గెరిల్లా యుద్ధం సాగించేందుకు పర్వత ప్రాంతాల్లోకి వారు వెళ్లినట్లు తెలుస్తోంది.

ఈ తిరుగుబాటు [illegible] మరి సేనానుల ముఠాను సమర్థించటంలో ప్రముఖపాత్ర నిర్వహించిన దాదాపు 400 మంది పౌరులను కనిపెట్టటంకోసం, పోలీసులు సోదాచేసే అధికారులతో నగరమంతా పడ్డారు.

పారిస్‌నుంచి అందిన ఆదేశాలను పురస్కరించుకొని సైన్యంలోను, విమాన బలంలోను గూడా యిదేవిధమైన పిరికిచర్య కార్యక్రమం నడుస్తున్నది,

ఆల్జీరియర్స్ చుట్టబడ్డిన పరిపాలన తిరిగి నెలకొన్నమీదట ఈ పారాట్రూప్ దళాలలో కొందరూ దక్షిణ దిశగా పారిపోయారని కాని యింతలో ప్రభుత్వసైన్యాలు వారిని ఎదుర్కొని జెరాల్లావద్దగల వారి స్థావరాలను తిరిగి గుర్తుపెట్టాయనీ, యిక్కడి అధికార ప్రతినిధి యమ్. జాక్వెస్ కూస్ బ్రిఫెజాక్ వెల్లడించారు. తిరిగి తమ స్థావరాలను చేరుకొని దళాలసంఖ్య ఎంతో ఉండేదీ ఆయన పేర్కొనలేదు.

నగరంలో పెద్ద పెద్ద పోలీసు బలాలు, సైన్యాలు యింకా నిలిచే ఉన్నాయి.

ఆఫ్రో ఆల్జీరియా ప్రజానీకానికి సేవానిజనరల్ పీరెబ్‌గాట్‌కు తిగిసంతో బందోబస్తుతో పారిస్‌కు పంపించారు.

సాయంత్రం 6 గంటలకల్లా తుపాకులన్నీ అప్పగించివేయాలని ఆదేశిస్తూ ఆల్జీరియా మేయర్ ఒకటి జారీ అయినమీదట, పౌరులు పోలీసు జణాలవద్ద బారులు తీర్చి నిలబడ్డారు.

గోవా రాజధాని పాంజిమ్‌వద్ద కలసదిఒడ్డు సమీపానగల బెటిన్ కోటను కూడా జాతీయవాదులు ముట్టడించారు.

బెటిన్ పూర్తి సైనికం కాకపోయినా, కొన్ని సైనికోపకరణాలు అదివినియోగించబడుతున్నది. బెటిన్ దుర్గం పై దండయాత్ర వివరాలు ఇంకా అందలేదు.

"మార్చి 22 వ తేదీన ఏరియమ్ నాకాపై జాతీయవాదులు దాడి జరిపారు. స్కంధావారరక్షకులు తిమకు సహాయం రాగిలరనే ఆశతో కాసేపు ప్రతిఘటించారు కాని తుదకు స్వాతంత్ర్యవీరులకే ఘనవిజయం దక్కింది" అని ఆజాద్ గోవాంటిన్‌దళ్ ప్రతినిధి అన్నారు. సంఘర్షణలో ఒక పోర్చుగీస్ ఆఫీసర్, ఒక గోవన్ నివాసులైనారని, మరి యిద్దరు గాయపడినారని తెలియజేశారు.

స్కంధావారంలో భిద్రపరచబడిన మందుగుండు, రైఫిల్సు, పిస్టల్స్, గ్రెనేడులు మున్నగువాటిని జాతీయవాదులు సేకరించి శకటాలలో వెళ్ళిపోయినారట.

గోవా విముక్తికి నిరంతరం పాటుపడినవలసిందని ప్రజలను ఉద్బోధిస్తూ వేలకు వేలు కరపత్రాలు పంచిపెట్టబడినవి.

"ఆజాద్ గోవాంటిన్ దళ్ జిందాబాద్" "మోహన్ రనడే జిందాబాద్" "సాలజార్ డోనడోనా" వంటి నినాదాలు గలకరపత్రాలను ప్రాంతీయ భాషలలో ముద్రించి జాతీయవాదులు పంచిపెట్టారు.

ఆజాద్ గోవాంటిన్ దళ్ కార్యప్రణాళిక ప్రజలను కూడా ప్రజలకు అందజేశారు.

పోర్చుగీస్ గోవన్ అధికారుల నిర్బంధంలో ప్రస్తుతంవున్న మోహన్ రనడే 1955 అక్టోబర్‌లో ఏరియమ్ నాకాపై దాడిజరిపి వున్నారు.

రష్యా తయారుచేసిన అణుశక్తి విమానం

న్యూయార్కు, ఏప్రిల్ 26: అంతరిక్షంలో 85,000 అడుగుల ఎత్తువరకు 90గం॥ జాలపాటు మళ్ళీ ఏ ఇంధనాలు వేయనవసరం లేకుండా అత్యధిక వేగంతో ఎగురగల ఒక అణుశక్తి విమానాన్ని రష్యా తయారుచేసిందని 'ఫ్లయింగ్' మాసపత్రిక ప్రకటించింది.

రష్యన్లు, ఈ రాకెటయుద్ధ నౌకను అంతరిక్షంలో 21గం॥ జాలపాటు ప్రయోగవిహారం చేయించారని పత్రిక పేర్కొన్నది.

తిస్బన్ కథనం

లిస్బన్, ఏప్రిల్ 27: గోవాలో ఒక సరిహద్దు నాకాపై రాత్రి పేళ గోవన్ జాతీయవాదులు దాడిజరిపి ఇద్దరు రక్షకులను హతమార్చారని లూసిటానియా వార్తాసంస్థ ప్రకటించింది.

ముట్టడిదారులను పట్టుకొనేందుకై సేనలు వెంటనే పంపబడినవి కాని వారు చీకట్లో కనిపించకుండా పారిపోయినారని కూడా లూసిటానియా తెలియజేసింది.

అంగోలాలో "కుట్ర": కొందరి అరెస్టు

లిస్బన్, ఏప్రిల్ 26: దక్షిణ అంగోలాలో ప్రసిద్ధిచెందిన కుత్స్యాకేంద్రం బెంగలాలో నివసిస్తున్న యూరోపియనుల నందరినీ బంధించడానికై పట్టరాని పట్టలు లూసిటానియా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

జాలరులు తెల్పిన సమాచారంబట్టి అధికారులు అప్రమత్తతవహించి ముప్పు తప్పించినట్లు కూడా తెలియజేశారు.

షోంబే అరెస్టు

విమానం ఎక్కబోతుండగా కాంగోలీ సైనికుల చర్య

లియొపాల్డ్‌విల్లీ, ఏప్రిల్ 26: కటాంగా అధ్యక్షుడు మోయిస్ షోంబే, కోకిల్‌హాత్ విల్లీ విమానాశ్రయంవద్ద నేడు అరెస్టు అయినారు. ఎలిజబెత్‌విల్లీకి పోవటానికి విమానం ఎక్కబోతూఉండగా కాంగోలీ జాతీయ సైనికులు ఆయనను అరెస్టు చేశారు.

అయితే ఎలిజబెత్‌విల్లీ రేడియో నేటి రాత్రి చేసిన తాజా ప్రకటననుబట్టి శ్రీ షోంబే తమ అధ్యక్ష విమానంలో రేపు కటాంగాకు తిరిగి వెళ్ళిపోతారని తెలుస్తున్నది.

ఒకచెంప, కాంగోలీసైన్యాలు శ్రీ షోంబేను ఈక్వేటర్ రాష్ట్రంలో నేడు అరెస్టు చేశాయన్న వార్తలు ప్రచారంలోఉండగా, శ్రీ షోంబే ఆచూకీని గురించిన సమాచారమేదీ లియొపాల్డ్‌విల్లీలో యీసాయంత్రంవరకు తెలియలేదు. నేటిమధ్యాహ్నం లగాయతు లియొపాల్డువిల్లీకి, ఈక్వేటర్ రాజధానీ నగరమైన కోకిల్‌హాత్ విల్లీకిమధ్య అసలు వార్తాప్రసారమే లేదు.

సాయుధులైన కాంగోలీ సైనికులు, కటాంగా అధ్యక్షుడు మోయిస్ షోంబేను ఆయన విదేశాంగమంత్రిని నేడు అరెస్టు చేశారు. కోకిల్‌హాత్ విల్లీ నుంచి ఎలిజబెత్ విల్లీకి పోయేందుకు విమానం ఎక్కబోతూఉండగా యీఉభయులు అరెస్టయినారు.

కాంగోలీ కేంద్రప్రభుత్వ సైనికులు గుంపులుగుంపులుగా విమానాశ్రయం నోడ్డుమీద పరుగులుదీస్తూ శ్రీ షోంబే పరివారంలోని యూరోపియన్‌లను కాంగోలీలను పట్టుకున్నారు. అటుతరువాత వారు అన్యాయుడు షోంబేను, ఆయన విదేశాంగమంత్రి శ్రీ ఎలిస్టేకింబాను చుట్టుముట్టివేశారు.

ఇంతకుముందు కోకిల్‌హాత్ విల్లీలో జరిగిన కాంగోనాయకుల సమావేశంలో శ్రీ షోంబే, కేంద్రఅన్యాయుడు శ్రీజోసెఫ్ కసవుబూ, బక్వాంజ్యసమితిపట్ల ప్రదర్శిస్తున్న వైఖరిని, ప్రపంచపంథతో ఆయన యిటీవల చేసుకున్న ఒడంబడికను తెగనాడుతూ ఆసమావేశంనుంచి నిష్క్రమించారు.

శ్రీ షోంబే ఇప్పుడు ఎలాంటి పరిస్థితిలో ఉన్నదీ, ఆయనకుఏమివాటిల్లిందీ తెలియటంలేదు. ఒక కారులో ఉన్న పత్రికావిలేఖరులను విమానాశ్రయం నుంచి తిరిగి కోకిల్‌హాత్ విల్లీకి పంపివేశారు. ఒక అమెరికన్ విలేఖరి విరుపాకిముడమలతో తలమీద రెండు సార్లు మొత్తారు.

లియొపాల్డ్‌విల్లీపై సైనికచర్య: కటాంగా మంత్రి ప్రకటన

ఇదిలా ఉండగా అవతల ఎలిజబెత్‌విల్లీలో కటాంగా దేశీయాంగమంత్రి శ్రీ గోడ్‌ఫ్రాయ్ మునుంగో ఒక ప్రకటనచేస్తూ, అన్యాయుడు షోంబే అరెస్టువార్త గనుక ధృవపడేటట్లయితే, తాను అధికారం స్వీకరించి లియొపాల్డువిల్లీ కాంగోలీ ప్రభుత్వంపై సైనిక చర్యలు ప్రారంభిస్తానని పేర్కొన్నారు.

కటాంగా 'ఉక్కుమనిషి' శ్రీ మునుంగో ఒక అంతర మంత్రివర్గాన్ని ఏర్పరుస్తానని కూడా కటాంగా అధికార వర్గంవారొకరు సూచించారు.

ఇప్పుడు ఉత్తరకటాంగాలో ఉన్న కటాంగా పటాలాలు దేశీయ కాంగో (బాస్-కాంగో) మీదికి హుటాహుటిగా సాగిపోతాయని యీవర్గంవారు ప్రకటించారు.

మన స్తస్తాపనోపాయాలను వినియోగించి అయినా తన సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకోవాలని కటాంగా దృఢనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ షోంబే తమ అధ్యక్షుడివిమానంలో రేపు మధ్యాహ్నం తిరిగి కటాంగాకు వెళ్లిపోతారని ఎలిజబెత్‌విల్లీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది. కోకిల్‌హాత్ విల్లీతో జరిగిన ఒక టెలిఫోన్ సంభాషణలో యీవిషయం తెలియవచ్చిందని యీరేడియో వెల్లడించింది.

కేంద్రప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీ జస్టిన్ బొంబాకో ఉపప్రధాని శ్రీ జీన్ బోలో కోంగోలు యీ వ్యవహారంలో కల్పించుకున్నమీదట అన్యాయుడు షోంబే కటాంగా వెళ్లిపోవటానికి అనుమతించినట్లు ఎలిజబెత్‌విల్లీ రేడియో వివరించింది.

అన్యాయుడు షోంబే రేపు ఉదయం విడుదల అవుతారని బ్రస్సెల్స్‌లోని కటాంగా శాశ్వతప్రతినిధి వర్గంగూడా ఒక ప్రకటనచేసింది.

ఇక న్యూయార్క్‌లో కటాంగా సమాచారశాఖ డైరక్టర్ జనరల్ శ్రీ యమ్. స్టార్లెన్స్, శ్రీ హామర్ షెల్డ్‌కు ఒక తంతిపంపుతూ శ్రీ షోంబే అరెసువార్త తమకు విభ్రాంతి కలిగించిందని తెలియజేశారు. తమ పలుకు బడిని వినియోగించి శ్రీ షోంబే విడుదల అయ్యేటట్లు చూడవలసినదిగా గూడా శ్రీ స్టార్లెన్స్ కోరారు.

గోదావరి జలం కృష్ణలోకి మళ్లింపు

కాలవద్వారా జరగాలని హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: కృష్ణా, గోదావరిజలాల వినియోగం విషయంలో ఆయారాష్ట్రాలమధ్య ఏకగ్రీవమైన ఒప్పందం ఉన్నదా లేదా అన్నది సమస్యే కాదని, ఈ నదులతో సంబంధంవున్న అన్నిరాష్ట్రాలయొక్క హక్కులను అవసరాలను ఏవిధంగా రక్షించడం, ఏవిధంగా తీర్చడం అన్నదే ప్రధానమైన విషయమని నేడు రాజ్యసభలో కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల ఉపమంత్రి శ్రీ జైశుఖ్‌లాల్ హాథీ వ్యక్తం చేశారు.

ఈ నదీజలాల పంపిణీకి సంబంధించిన విషయంలో పూర్వం మూడు రాష్ట్రాలకు మాత్రమే ప్రమేయం వుండేదని, ఇప్పుడు విదుగురాష్ట్రాలకు అట్టి ప్రమేయం ఏర్పడి వుందని, అందువల్ల కేంద్రప్రభుత్వం ఇప్పుడు ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని కూడా శ్రీ హాథీ తెలియజేశారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:

"1960 డిసెంబర్‌లో ఈ వ్యవహారం నర్చరు వచ్చింది. ఈ నదుల జలాలతో సంబంధంవున్న అన్ని రాష్ట్రాలతోను మాట్లాడి ఒక ఒప్పందాన్ని కుదర్చాలని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి ప్రయత్నించారు. కాని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయినవి. అందువల్ల కేంద్రమంత్రి విడివిడిగా ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు సాగించారు. ఇప్పుడు మేమొక నిర్ణయానికి వచ్చాము. ఆ నిర్ణయానుసారం ఇప్పుడు పనులన్నీ జరుగుతవి.

వివిధ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపిన సందర్భంలో భారత ప్రభుత్వం ఒక ప్రధానమైన విషయాన్ని నొక్కి చెప్పింది. అది ఏమిటంటే కృష్ణా గోదావరీ జలాల పంపిణీ విషయంలో కృష్ణలోయకు ఎక్కువ నీరు అందేటట్లు చెయ్యడం ఎట్లాగూ అన్నదే ప్రధాన విషయంగా భావించాలని కోరింది.

కృష్ణలో నీటిని ఎక్కువ చెయ్యాలి అంటే గోదావరినుంచి నీళ్ళను తెచ్చి కృష్ణలో చేర్చాలి. అనగా కృష్ణా గోదావరులను కలుపుకాలువను త్రవ్వాలి.

రాష్ట్రాలలో జరిపిన చర్చలలో ఈ విషయంకూడా వచ్చింది.

ఈ నదుల జలాల వ్యవహారాన్ని గురించి ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలతో చర్చించామనీ, యీ చర్చల ఫలితంగా తాము చేసిన నిర్ణయం లేదా కొద్ది రోజులలో చేసే నిర్ణయం మనికూడా శ్రీ హాథీ తెలియజేశారు.

పోచంపాడు ప్రాజెక్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: ఆంధ్రప్రదేశ్‌లో పోచంపాడు ప్రాజెక్టు మూడవ పథకానికి సంబంధించి ఏ విధమైన తుదినిర్ణయాన్ని చెయ్యలేదని కేంద్ర నీటివనరుల ఉపమంత్రి శ్రీ హాథీ రాజ్యసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం వెల్లడించారు.

'కేరళలో ఎన్నికల పొత్తువల్ల ముస్లింలీగ్ బలపడలేదు'

జబల్‌పూర్ సంఘటనల లాంటివే దానిని బలపరుస్తున్నవని ఇందిరాగాంధి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 26: కేరళలో కాంగ్రెసు ముస్లిమ్‌లీగ్‌తో ఎన్నికలపొత్తు ఏర్పరచుకున్నంతమాత్రాన ముస్లిమ్‌లీగ్ దేశంలో బలపడుతుందనే వాదాన్ని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ఖండించారు.

జాతీయైక్యతా సంఘం ఛైర్మన్ శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ జబల్‌పూరు అల్లర్లవల్ల ముస్లిమ్‌లీగ్ మరింత బలపడింది కాని, కేరళ ఎన్నికల ఒప్పందంవల్ల కాదని స్పష్టీకరించారు.

"మైనారిటీలలోని వివిధ వర్గాలలో జాతీయ దృక్పథాన్ని కలిగించి పెంపు చెయడమే మా సంఘంయొక్క ముఖ్యాశయం" అన్నారు శ్రీమతి ఇందిర. ఇంతవరకు రెండు సమావేశాలు జరిగాయని, వివిధ రాష్ట్రాల గౌరవాధ్యక్షులతో సమావేశాలు జరగాలని నిశ్చయించామని అన్నారు.

ఈ సంఘం కాంగ్రెసుసంస్థ చేపట్టు చేయబడినప్పటికీ, వివిధ పార్టీలు, భిన్న దృక్పథాలున్న వ్యక్తుల అభిప్రాయాలను కోరుతున్నామని అన్నారు. తాము కొంతమంది రాజకీయ నాయకులను కలసి ఈ విషయంపై వారి భావాలను తెలుసుకుంటున్నామని శ్రీమతి ఇందిర అన్నారు.

జబల్‌పూర్ అల్లర్లకు, అస్సామ్ కలతలకు మూలకారణం ఆర్థిక విభేదాలే నని, భాషాపరమైన వివాదాలు కావేకావని శ్రీమతి ఇందిర అన్నారు.

భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణవల్ల దేశైక్యత దెబ్బతిన్నదని భావిస్తున్నారా అని ఒక ప్రతినిధి అడుగగా, రాష్ట్రాల పునర్విభజనం అనివార్యమని సమాధానం చెప్పారు. చాలాకాలంగా అనుకుంటున్న కార్యమని, దానిని అనేకమంది కోరారని చెప్పారు.

కులవర్గ ప్రాతిపదికలపై ఉద్యోగాలలోను, మంత్రిపదవులలోను కేటాయింపులు జరపడంవల్ల దేశంలో వర్గకలహాలకు దారితీయగలదని వొప్పుకున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రారంభమైన విజయవాడనుంచి యిక్కడికు వచ్చారు.

సుఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తమ అధికార నివాసంలో శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం విందు చేశారు. అనేకమంది శాసనసభ్యులు, అధికారులు అవధికారులు హాజరయ్యారు.

సాయంత్రం శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీమతి ఇందిర గౌరవార్థం నేడు టెంకరు చేశారు.

పిటి సాయంత్రం శ్రీమతి ఇందిరాగాంధి విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ఆంధ్రా యూనివర్శిటీ

మొదటి నోటీసు

No.-A A 2/2931/61/20-4-61

తోడుదనము, సిల్వర్ జూబిలీ ఆడిటోరియంనకు రక్షణనిచ్చుటకై లిఫ్టు కాలేజి ఎదుట సిల్వర్ జూబిలీ ఆడిటోరియం పడమటివైపున రిటర్డెడ్ డ్రెయినుతో రిటైనింగ్ వాలు యేర్పాటుచేయు పనికై సీలువేసిన టెండర్లను ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారువారికే 6-5-61వ తేదీ శనివారం సా॥ 4 గంటలవరకు అందుకొనబడును. షెడ్యూల్లు, స్పెసిఫికేషనులు కావలసినవారు వాని ఖరీదుక్రింద నొట్టు 1 టికి రు. 2/- వాని ఖరీదుక్రింద చెల్లించి, రిజిస్ట్రారువారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

బి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ

మొదటి నోటీసు

No. AA6/3532/60/20-4-61

జూబిలీ డిపార్టుమెంటుకు ఫర్నిచరు సప్లయిచేయు పనికై ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారువారికే సీలు వేసిన టెండర్లు 5-5-61 తేదీ శుక్రవారం సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూల్లు స్పెసిఫికేషనులు కావలసినవారు వాని ఖరీదుక్రింద నొట్టు 1 టికి రు. 4/- వంతున చెల్లించి, రిజిస్ట్రారు వారికి దరఖాస్తు చేసి పొందవలెను.

(సం) బి.వి. ఎస్.ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్స్)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

వెదిరేశ్వరం పంచాయితీ

మొదటి నోటీసు

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా, వెదిరేశ్వరం పంచాయితీ దేరియాలో నున్న యీ క్రింది పిఠములకు మట్టిరోడ్లు వేయుటకు గాను సీల్డు టెండర్లు యీ దిగువ సంతకం చేసినవారికే తి 5-5-1961 సం॥ సాయంకాలం 4 Koilల వరకు తీసుకొనబడును. ఆ సాయంకాలమే టెండర్లు తెరువబడును. యితర విషయములు వెదిరేశ్వరం పంచాయితీకి వ్రాసి తెలుసుకొనవచ్చును.

పని పేరు	రు.
1. కోనూరిరామకృష్ణంరాజువీధి	2000
2. కోనూరి వ తిరాజువీధి	775
3. వ తిగారి గోయ్యివీధి	730
4. [illegible] బారిపాలెంవీధి	1300
5. పాస్టాఫీసు వీధి	1200
కిలోజట్లు 5%	300

పెనిడెంటు, గ్రామపంచాయితీ
వెదిరేశ్వరం తూర్పుగోదావరిజిల్లా

కచ్ తీరంలో ముగ్గురు పాకిస్థానీల అరెస్టు

భూజ్, ఏప్రిల్ 24: దొంగతనంగా విదేశ వస్తువులను చేరవేసే పడవలో ప్రయాణం చేసివచ్చి, ఏప్రిల్ 21 న కచ్ సముద్రతీరంలోని లాల్బపత్ ప్రాంతంలో చొరబడ్డ ముగ్గురు పాకిస్థానీయులను కచ్ పోలీసులు అరెస్టుచేశారు. భారత కావలి నౌక, ఆ పడవను పంటరేగి అరోజే స్వాధీనపరచుకున్నది. పడవలో ఒక వ్యక్తికూడా వున్నాడు.

ఈ ముగ్గురూ, ఆ గ్రామంలో రాత్రి వేళ ఆశ్రయం తీసుకుందామని వచ్చినట్లు పోలీసులు నివేదించారు.

శ్రీరామకృష్ణ యాత్రా స్పెషల్
సర్వీస్ వారి 5-6-1961 తేది 50 రోజులు టూరిస్టు క్యారేజీలో కాశి, కాశ్మీరం, బదరీ, బ్రహ్మకపాల్ యాత్ర జరుపబడును. మంచి తరుణము. కొద్ది సీట్లుమాత్రమే మిగలవు.
పూర్తి వివరములకు :-
శ్రీ కె. విశ్వనాథశెట్టి,
జవుళి వ్యాపారం,
గాంధీరోడ్డు, తిరుపతి.

ఏజెంట్లు కావలెను
మా ప్రఖ్యాత కొత్తట్టు, బెడ్ షీట్లకు కమిషన్ పద్ధతిన యేజెంట్లు కావలెను.
G. K. S. Handloom Textiles,
Bhavani P.O. (Via) Erode.

రబ్బరు స్టాంపులు
అడ్రసు రబ్బరు స్టాంపు రు. 2-50. బుక్ పోస్టు, రిజిష్టర్డు వగైరా (12 స్టాంపుల సెట్ రు3-50. ఓంప్రింటింగు సెట్టు A టు Z రు7-50 ఏజెంట్లు కావలెను. విజయ్ స్టేషర్స్, గుంతకల్లు (ఎ.పి.)

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నెం. 976/56 లో
ఇ. పి. నెం. 562/61
వాది: ముత్యాల బాలయ్యశెట్టి
ప్రతివాదులు: (1) వి. కృష్ణమూర్తి, 19/305 కర్నూలు పేట.
(2) బి. తిక్కయ్య, పోలుకల్లు.
ట్రాన్స్ఫరీ డిక్రీ హోల్డరు అయిన కరణం లక్ష్మీకాంతారావు, పైడిక్రింద పేరిట అసైన్ చేయబడుటను గుర్తించుటకై దరఖాస్తు చేసియున్నారు. ఈ విషయం విచారణకు 2-5-61 వ తేదీ ము॥ 12 గం॥ రిజిస్ట్రారువారిచే వాయిదా వేయబడినది. ప్రతివాదులు హాజరుకాకున్న, ఎక్సుపార్టీ గాతీర్మానించబడును.
బి. వెంకటసుబ్బయ్య, అడ్వకేటు.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసు-1

నోటీసు

ప్రధాన కార్యాలయము - భవనము మార్పు

ప్రస్తుతం "ది ఇండియన్ బ్యాంకు బిల్డింగ్సు" నెంబరు 17, నాట్టు లీక్ రోడ్, మద్రాసు-1, నందు పనిచేయుచున్న ఇండియన్ బ్యాంకు రిజిస్టర్డుఆఫీసు, బ్యాంకు సెంట్రల్ ఆఫీసు యొక్క అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్లు, పై అడ్రసు నుండి మార్పుచేయబడి, 1961 మే నెల 1 వ తేది సోమవారం నుండి యీ క్రింద తెలిపిన అడ్రసునందు పనిచేయును.

ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్ (ఫస్ట్ ఫ్లోర్)
ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

2 క్రొత్త అడ్రసునందలి టెలిఫోను నెంబర్లు:
21367 - సెంట్రల్ ఆఫీసు, షేర్ డిపార్టుమెంటు
4269 - సెక్రటరీ (పర్సనల్)
55345 - డిప్యూటీ సెక్రటరీ (పర్సనల్)

మద్రాసు 24-4-61 } జి. ఎస్. సుందరం, సెక్రటరీ.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు-1.

నోటీసు

ప్రధానకార్యాలయము - భవనము మార్పు

ప్రస్తుతం "ది ఇండియన్ బ్యాంకు బిల్డింగ్సు" నెం. 17, నాట్టు లీక్ రోడ్, మద్రాసు-1 నందు పనిచేయుచున్న పై బ్యాంకు హెడ్ ఆఫీసు బ్యాంకింగు డిపార్టుమెంటు (విదేశీ మారకము డిపార్టుమెంటుతో సహా) యీ క్రింది ప్రదేశమునకు మార్పు చేయబడి, తేదీనుండి 1961 మే నెల 1 వ తేది సోమవారం నుండి పనిచేయునని బ్యాంకుఖాతాదార్లందరికిన్ని, యావన్మంది ప్రజలకున్ను, యీ ప్రకటనద్వారా తెలుపడమైనది.

'ఫిరోజ్ మహల్'
నెంబరు 32-33, లింగిచెట్టి వీధి
జార్జిటౌన్, మద్రాసు-1.

2. ఈ క్రొత్త అడ్రసు యొక్క టెలిఫోన్ నెంబరు 21361. విదేశీ మారకము డిపార్టుమెంటుతో సహా అన్ని సెక్షనులకు, యీ నెంబరునకు ప్రైవేట్ బ్రాంచి ఎక్స్ఛేంజిద్వారా సంబంధము కలగును.

3. బ్యాంకి ఖాతాదారులు, ప్రజలందరు, 1961 మే నెల 1 వ తేది సోమవారం నుండి, బ్యాంకియొక్క పై క్రొత్త అడ్రసుపద్ద తమవ్యవహారములు జరుపుకొనవలసినదిగా కోరడమైనది.

మద్రాసు 24-4-61 } జి. ఎస్. సుందరం, సెక్రటరీ.

క్రీడారంగం

జాతీయ కబడ్డీ: హైదరాబాద్ ఆంధ్ర మరి 15 జట్లు పోటీ

పాకిస్తాన్ టీమ్‌చే ఎగ్జిబిషన్ మ్యాచీలు

అమృత్‌సర్, ఏప్రిల్ 25, మే 17 వ తేదీ నుంచి 21 వ తేదీవరకు యిక్కడ జరుగనున్న 10 వ జాతీయ కబడ్డీపోటీలలో ఆంధ్ర, హైదరాబాద్‌లతో సహా 17 జట్లు పాల్గొన వచ్చునని నేడిక్కడ తెలియవచ్చింది.

స్త్రీలపోటీలలో ఎనిమిది రాష్ట్రాలు పాల్గొనే అవకాశం వుంది.

పురుషుల జట్లను నాలుగువర్గాలుగా భారత కబడ్డీసమాఖ్య విభజించింది.

లీగ్ ప్రాతిపదికపై మ్యాచీలు జరిగిన మొదట విభాగవర్గాలలో గెలుపొందిన వారిమధ్య సరాసరి పోటీలు జరుగుతవి.

వర్గాల వివరమిది:

"ఏ" హైదరాబాద్; రైల్వేస్పోర్ట్సు కంట్రోలుబోర్డు; మైసూరు; కేరళ; పంజాబ్.

"బి" కొల్హాపూర్; ఉత్తరప్రదేశ్; పశ్చిమబెంగాల్; విదర్భ.

"సి" ఆంధ్ర; మధ్యప్రదేశ్; రాజస్థాన్; బరోడా.

"డి" మద్రాసు; మహారాష్ట్ర; ఢిల్లీ; బీహార్.

జాతీయపోటీల సందర్భంలోనే పాకిస్తాన్ జట్టు కొన్ని ఎగ్జిబిషన్ మ్యాచీలలో పాల్గొనగలదు.

కేరళజట్టు ఎన్నిక

త్రివేంద్రం, ఏప్రిల్ 25: జాతీయ కబడ్డీ పోటీలకు కేరళజట్టు ఎన్నుకోబడింది. ఆటగాళ్ళ పేర్లివి:

మురళీధరన్, శ్రీధరన్, సుసీలన్, నారాయణన్, గోపాలకృష్ణ కామత్, సుబ్బయ్యశెట్టి, అంబు, దామోదరన్, రాజప్పకురూప్, సుగాథన్, విశ్వేశ్వరణ్, ఆర్బనం.

క్రికెట్ అంపైర్ల నిర్ణయాలు

మద్రాసు, ఏప్రిల్ 25: భారత్‌తో జరిపిన టెస్టుపోటీలలో అంపైరింగ్ పట్ల పాకిస్తాన్ క్రికెట్ నాయకుడు అసంతృప్తి ప్రకటించిన సమయంలో క్రికెట్ అంపైర్ల నిర్ణయాలను ఆటగాళ్ళు ధీరోదాత్తతతో స్వీకరించాలనే సలహా వినవచ్చింది.

ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత శ్రీ ఎన్. కె. గురునాథన్ నేటి సాయంకాలం కార్పొరేషన్ స్టేడియమ్‌లో "స్పోర్ట్ అండ్ పాపులర్ క్రికెట్ ట్రోఫీ" విజేతలకు బహుమానప్రదానం జరిగినప్పుడు ప్రసంగిస్తూ క్రికెట్ అంపైరింగ్ చాలా క్లిష్టమైనపని అని, అంపైర్ల నిర్ణయాలను సందేహించడం, నిరసన తెల్పడం వంటి పనులకు దిగక ఆమోదించడమే గొప్పతనమని చెప్పారు.

ఇటీవల సమాప్తమైన స్పోర్ట్ అండ్ పాపులర్ టోర్నమెంటులో ఫైనలులోని పారీస్ స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ క్లబ్, టి. వి. ఎస్. రిక్రియేషన్ క్లబ్ "ఏ" జట్లును నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. గెలుపొందిన జట్టు నాయకుడు శ్రీ వి. జి. కృష్ణపాల్ బంగారు షీల్డ్స్ సంస్థకు చెందిన శ్రీ వి. ఆర్. లక్ష్మీరతిన్ ట్రోఫీ అందజేశారు.

జపాన్ డేవిస్ కప్ జట్టు

టోకియో, ఏప్రిల్ 25: మే 6, 7, 8 తేదీలలో న్యూఢిల్లీలో జరుగనున్న భారత్ జపాన్ డేవిస్‌కప్ తూర్పు మండలం ఫైనల్ పోటీకి జపాన్ జట్టును క్రింది ఆటగాళ్ళు ఎన్నుకోబడినారు.

అకూషి మియాగి, యసాహో నాగిసాకి, ఓసాము ఇషిగురా, హిటోషి హిరోజ్.

ఈ జట్టుకు శ్రీ యసూహో సరూటా నాయకుడు.

అఫ్ఘన్ జట్టు ఓటమి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: స్థానిక ఆటగాళ్ళతో అఫ్ఘన్ టెన్నిస్ ఆటగాళ్ళు మూడు పోటీలు జరిపి మూడింటిలోను ఓడిపోయారు.

అల్లూరు వాలీబాల్, బాడ్మింటన్ పోటీలు

నెల్లూరు, ఏప్రిల్ 25: నెల్లూరు జిల్లా అల్లూరులో మే 14 వ తేదీనుంచి జె. వంకాగెడ్డి మెమొరియల్ వాలీబాల్ (6; 2), బాడ్మింటన్ (5; 2), క్యారమ్స్ (1; 2) పోటీలు జరుగుతవి.

పూర్తి వివరాలు శ్రీ కె. కృష్ణమూర్తి, కార్యదర్శి జె. వి. ఆర్. ఎమ్. టోర్నమెంటు, అల్లూరు అన్నీ చిరునామాపద్ద లభించగలవు.

మే 6 న అవనిగడ్డ సమితి కొత్త అధ్యక్షుని ఎన్నిక

బందరు, ఏప్రిల్ 22: అవనిగడ్డ పంచాయితీసమితి అధ్యక్షునిపై అవిశ్వాస ప్రకటన జరిగినందున కొత్త అధ్యక్షుని ఎన్నికకు మే నెల 6 వ తేదీన సమితి సర్వసభ్య సమావేశాన్ని బందరు రెవిన్యూడివిజనల్ అధికారి ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది.

రక్షణ మంత్రి బొంబాయి ప్రసంగం

రాజ్యసభలో ప్రశ్న: మీనన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉత్తర సరిహద్దుల రక్షణ గురించి రక్షణ మంత్రి నిన్న బొంబాయిలో చేసిన ప్రసంగం నేను రాజ్యసభలో ప్రస్తావనకొచ్చింది. హిమాలయ శ్రేణులకోసం చైనాతో భారతదేశం పోరాడదలచలేదని, ఒకవేళ చైనా గనుక ఆ పర్వతశ్రేణులుదాటి చొచ్చుకువస్తే అనుకొన్నదానికంటె ఘనస్వాగతమే జరుగుతుందని శ్రీ మీనన్ చెప్పినమాట నిజమేనా? అని శ్రీ మహేశ్ నాయక్ అడిగారు, యీ ప్రసంగం యొక్క అర్థం, భారత ప్రభుత్వం హిమాలయశ్రేణుల పొడవునా రక్షణ దర్యాలను తీసుకోదలచలేదనేనా? అనికూడా ప్రశ్నించారు.

శ్రీ మీనన్ సమాధానమిస్తూ సభ్యులు చెప్పిన అర్థం సరికాదని, ప్రభుత్వం తన రక్షణ దర్యాలు కీలకప్రాంతాలలో తీసుకున్నదని తెలిపారు. పైగా ఆసలు హిమాలయప్రాంతంలో భారీ యుద్ధాలు సాగించడం ఎవరికీ సాధ్యం కాదనే మాత్రమే తమ అభిప్రాయమన్నారు.

శ్రీ రఘువీర: హిమాలయ శ్రేణులలో సరిహద్దుల రక్షణకు దర్యాలు తీసుకోవలసిన అవసరం ఏర్పడినప్పుడు భారీ ఎత్తున యుద్ధంగురించి మాట్లాడటంలో అర్థంలేదు.

శ్రీ మీనన్: నేను చెప్పింది సరిగా అదే.

నిరాయుధీకరణ: భారత వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఆ మెరికన్లు గాని రష్యన్లుగాని ముఖాముఖి ఢీకొనటం ఇష్టంలేకపోవడమే నిరాయుధీకరణ సమస్య విషయంలో ఆశాజనకమైన సూచన అని రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు ప్రపంచ వ్యవహారాల భారతీయ సమితి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో చెప్పారు. ఇది ఒక్కరోజులో జరిగేపనికాదని, పెద్దదేశాలు ముందు ఇందుకు దారి నూపాలని అన్నారు. భారతదేశం పూర్తి, సార్వజనీన, నిరాయుధీకరణకు సుముఖమని తెలిపారు. సమితి వ్యవస్థ ప్రస్తావిస్తూ కార్యదర్శి నియామకం, విధులు, మొదలైన విధానం మార్చాలంటే సమితి వ్యవస్థస్వరూపం ముందు మార్చవలసి వుంటుందని ఇందుకుకూడా భద్రతా మండలిలోని ఐదు పెద్దదేశాలు నడ్డివాలని చెప్పారు. కాంగోకు సమితి సైన్యాలను పంపటంలోగల లక్ష్యం ఇంకా సిద్ధించలేదన్నారు. ఆ సమస్య రోజురోజుకు పెద్దదవుతున్నదని చెప్పారు. కాంగోనుంచి బెల్జియం సైన్యం, సలహాదారులు ఖాళీచేయడం ఇప్పుడు కొంచెం సంతృప్తికరంగానే సాగుతోందన్నారు.

ప్రభుత్వ సంస్థల నిర్వహణపై అదుపు

పార్లమెంటు సభ్యులతో సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ప్రభుత్వ సంస్థల నిర్వహణపై అజమాయిషీ, అదుపు చేయడానికి పార్లమెంటుకు తగు చిలుకల్పించే నిమిత్తం పార్లమెంటు సభ్యులతో ఒకసంఘం త్వరలో ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణ మీనన్ సంఘసిఫార్సుల ననుసరించి ఈ నిరయాని కొచ్చారు. అయితే ఈ సంఘం విధులనురించి ఇప్పుడే తుది నిర్ణయాలు చేస్తున్నారు. ప్రభుత్వం తుదినిర్ణయం తీసుకున్నాక, పార్లమెంటుకు బహుశః ఈ సమావేశంలోనే నివేదిస్తారు. అందనాల సంఘం, పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీల విధులతో ఈ సంఘం విధులకు ఘర్షణ సంభవించకుండా చూస్తారు.

చేతిగడియారాల ఫ్యాక్టరీ మొదలు ఖనిజ భారీ ఉక్కుకర్మాగారాల వరకు అన్ని ప్రభుత్వ పరిశ్రమలపైనా ఈ సంఘానికి దర్యాప్తు అధికారాలుంటాయి గనుక ఇది చాలా ముఖ్యమైనది.

సంస్కృత పరీక్షల ఫలితాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24: సంస్కృత భాషా ప్రచారిణీసభవారు గత నెం 4, 5 తేదీలలో నిర్వహించిన ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల క్రమ సంఖ్యలను క్రింద పొందువరుస్తున్నాం.

పరిచయ

ప్రథమ శ్రేణి:
742 44 47 59 61 66 800 01 06 19 30 నుంచి 33 48 53 61 62 64 65 80 90 97 900 02 03 04 06 14 36 37 44 48 49 51 52 88 89 93 1005 07 09 నుంచి 15 24 27 54 58 59 61 66 70 1128 31 32 35 72 82 నుంచి 84 86 నుంచి 90 94 నుంచి 97. 1201 06 07 12 14 15 17 21 నుంచి 25 27 29 31 33 34 37 39 40 52 53 55 57 58 60 61 63 నుంచి 65 78 నుంచి 81 83 98 1300 20 26 32 నుంచి 34 38 40 73 నుంచి 79 81 83 84 86 నుంచి 90 93 95 99 1404 08 నుంచి 10 15 17 24 26 31 32 37 నుంచి 39 42 44 47 నుంచి 51 54 67 69 78 81 91 నుంచి 94 1502 నుంచి 09 15.

ద్వితీయ శ్రేణి:
741 43 52 57 58 64 67 68 90 802 07 08 18 20 23 35 44 46 49 నుంచి 52 54 56 57 59 82 83 89 910 11 15 16 34 38 39 41 నుంచి 43 50 54 91 92 1004 16 18 19 25 28 37 47 48 51 53 56 67 1137 67 69 73 నుంచి 75 79 80 85 92 99 1202 నుంచి 05 08 నుంచి 11 16 18 28 30 32 38 59 62 66 74 96 97 99 1308 22 24 28 31 43 60 63 65 72 82 91 92 94 96 1405 28 30 33 40 45 62 71 73 నుంచి 75 76 79 82 1510 20 21 27 28 30 31 33 36 37 40 41 44 45 58.

తృతీయ శ్రేణి:
745 46 53 55 56 63 77 78 85 88 93 96 810 21 22 34 36 55 58 60 63 73 76 77 81 84 నుంచి 88 93 94 99 907 నుంచి 09 17 24 27 33 35 46 53 55 నుంచి 58 90 94 1002 03 06 17 20 22 23 29 32 35 39 44 45 49 50 55 60 62 63 65 68 71 1168 1235 75 నుంచి 77 87 89 92 నుంచి 95 1305 07 18 19 21 23 25 27 29 30 35 37 39 42 44 47 48 50 నుంచి 57 66 67 80 85 97.

1411 12 14 16 43 46 49 50 52 72 77 80 83 86 88 1522 23 25 29 32 34 35 38 39 43 46 52.

అభిజ్ఞ

ప్రథమ శ్రేణి:
827 37 965 66 98 1075 77 88 89 1109 38 39 45 నుంచి 48 52 94 93 1244 68 71 1398 1401 53 58 59 95 97 నుంచి 99 1500 11.

ద్వితీయ శ్రేణి:
769 70 72 74 97 98 813 28 38 41 నుంచి 43 921 23 60 62 63 67 70 71 86 97 99 1001 72 79 90 91 1100 05 నుంచి 08 11 40 43 54 58 66 1219 20 42 48 నుంచి 50 67 69 70 73 84 నుంచి 86 91 1303 09 70 1400 07 21 24 57 89 96 1512 నుంచి 14.

తృతీయ శ్రేణి:
773 75 80 81 83 99 812 14 26 39 40 74 920 22 28 45 64 69 1000 73 74 76 78 80 82 83 85 86 92 93 95 నుంచి 97 99 1103 04 10 12 14 నుంచి 22 42 44 49 55 57 59 1243 47 72 1302 04 10 11 69 14 06 17 20 23 25 54 55 84 85 90.

విచక్షణ

ప్రథమ శ్రేణి:
748 మరియు 1161.

ద్వితీయ శ్రేణి:
749 750 875 930 972 977 1126 1162 1163 1316 1402 1403 1501.

తృతీయ శ్రేణి:
829 929 975 976 981 984 1125 1314 1315 1317 1460 1461 1466.

సమర్థ

ప్రథమ శ్రేణి:
985 మాత్రము.

ద్వితీయ శ్రేణి:
867 మరియు 1427.

తృతీయ శ్రేణి:
776 816 817 931.

కోవిద

ప్ర. శ్రే: లేరు.
ద్వి. శ్రే: లేరు.
తృ. శ్రే: 987 మాత్రమే.

పైన పేర్కొన్న పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఈ క్రింది విద్యార్థులకు బహుమతు లిస్తారు:

పరిచయ: 902 కె. రాజులు, కొత్తగూడెం.
అభిజ్ఞ: 1459 ఆర్. వత్సల, వడువూరు.
విచక్షణ: 1161 ఆర్. శివకామి, మద్రాస్.
సమర్థ: 985 దడన చిన్నయ్య, గుంటకల్లు.

దామోదర నదీ లోయ కార్పొరేషన్

ప్రధాన కార్యస్థానం మార్పు విషయమై పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: దామోదర నదీలోయ కార్పొరేషన్ హెడ్ క్వార్టర్సును కలకత్తానుంచి మైథాన్‌కు మార్చే విషయాన్ని కేంద్రప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో సమాలోచిస్తున్నదని, నేడు లోక్ సభలో ఇరిగేషన్ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ చెల్లడిచేశారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి కొద్ది సౌకర్యాలు మాత్రమే వున్నాయని, ఈ విధంగా చేరే చోటికి తరలించడం విరమించుకోవాలని, అక్కడే వుండటం వల్ల మరికొన్ని వుత్పత్తి కార్యక్రమాలకు దాన్ని వినియోగించుకోవచ్చని, ఆ ప్రభుత్వం తెల్పింది. బీహార్ ప్రభుత్వం ఈ విషయంలో కేంద్రప్రభుత్వం కలుగజేసుకుని, తగు పని తీర్చాలని కోరింది. ఆ చోటికి తరలించడంవల్ల, ఇంకా శక్తి వంతంగా పని సాగుతుందని ఆ రాష్ట్రం వాదన.

యు. పి. కాంగ్రెసు కార్యదర్శి పదవి

శ్రీ సంజీవరెడ్డితో మాజీమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సమితి వ్యవహారాలపై నేడిక్కడ సంపూర్ణానంద్ మంత్రివర్గంలోని మాజీమంత్రులు, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డితో సంప్రతింపులు సాగించారు.

యు. పి. కాంగ్రెసు అధ్యక్షుడుగా, శ్రీ ఎ. పి. జైన్ ఎన్నికైన తర్వాత రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి నియామకం గూర్చి ప్రస్తుతం పడుతున్న గొడవపై ముఖ్యంగా ఈచర్చ సాగిందని తెలుస్తున్నది. రాష్ట్ర కాంగ్రెసులో ఎల్లప్పుడూ వుంటున్న అభిప్రాయ భేదాలు గూర్చి కూడా చర్చించినట్లు తెలుస్తున్నది. తను, గౌతమ్, ప్రధానిని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి కలుసుకోవటానికి వుద్దేశ పడుతున్నామని శ్రీ త్రిపాఠీ చెప్పారు. ఈలోగా శ్రీ నెహ్రూ ఏప్రిల్ 30 వ తేదీన లక్నో సందర్శించనున్నారు.

నగరసభలో పార్టీల బలాలు

మద్రాసు, ఏప్రిల్ 24: ద్రవిడ మున్నేట్ర కజగం మునిసిపలు పార్టీనుండి 9 మంది సభ్యులు రాజీనామాఇచ్చి తమిళజాతీయ మునిసిపల్ పార్టీగా ఏర్పడటంతో మద్రాసు నగరసభలో కాంగ్రెసుపార్టీ పెద్దపార్టీ అయింది. ప్రస్తుతం నగరసభలో వివిధ పార్టీలబలాబలాలు ఇల్లావున్నాయి. కాంగ్రెసు 86, ద్రవిడమున్నేట్ర కజగం 34, తమిళ జాతీయపక్షం 9, మున్సిపల్ వర్కర్స్ ఫ్రంట్ 9, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు స్వతంత్రులు 5, నీటి ఫ్రంటు 5, ముస్లిం లీగు 1, స్వతంత్రులు 1.

రాష్ట్ర గ్రంథాలయ విస్తరణ పథకం

తయారు చేస్తున్నట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 24. ఆంధ్రప్రదేశ్ అంతటికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర గ్రంథాలయాన్ని విస్తృతపరిచే కార్యక్రమం చురుకుగా సాగుతోంది. ఇప్పుడున్న భవనాన్ని రూ 9 లక్షలతో పెద్దది చేస్తున్నారు.

అసఫియా గ్రంథాలయంగా మొదట 1891లో ప్రారంభించబడింది. నెమ్మదిగా అభివృద్ధి చెందుతోంది. 1959-60 సంవత్సరంలో సుమారు 8.5 లక్షల మంది ప్రజలు గ్రంథాలయాన్ని సందర్శించారు. సుమారు 2.8 లక్షల పుస్తకాలు పఠన నిమిత్తం యివ్వబడ్డాయి. ఈ గ్రంథాలయంలో ప్రత్యేకత ఏమంటే అధిక ప్రచారంలోకి వచ్చిన పాఠ్య గ్రంథాల విభాగం ఈ గ్రంథాలయంలో శాస్త్ర, సాంకేతిక, వైద్య సంబంధ విషయాలపై ప్రమాణ గ్రంథాలు అనేకం వున్నాయి. గ్రంథాలయశాస్త్రంలో ఖ్యాతిగడించిన డా॥ ఎస్. ఆర్. రంగనాథన్ దీనిని నెంతో మెచ్చుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచేవుంటుంది. అనేకమంది విద్యార్థులు ఈ పదవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. పుస్తకాలను బయటికి కివ్వరు.

పిల్లల పుస్తక విభాగం ఉత్తమంగా వుంది. కార్డు పద్ధతి ప్రవేశ పెట్టడంవల్ల పాఠకులు తేలికగా కావలసిన పుస్తకము నుపయోగించుకుంటున్నారు. పాఠ్యగ్రంథ విభాగం మరింత విస్తృతం చేయాలని చాలా మంది కోరుతున్నారు.

మే 17 న ప్రధానితో కొండజాతి నాయకుల సమావేశం

షిల్లాంగ్, ఏప్రిల్ 24: అస్సాం నానాపక్ష కొండజాతి నాయకుల సమావేశ ప్రతినిధి బృందాన్ని మే 17 న న్యూఢిల్లీలో కలుసుకోవటానికి భారత ప్రధాని, శ్రీ నెహ్రూ అంగీకరించారు.

ఈ సమావేశ సభ్యులు గత ఏప్రిల్ 6 న ఇక్కడ సమావేశమై, కొండతెలూకాల విషయంలో ప్రధానికి చేసిన సూచనలను అంగీకరించలేక పోతున్నందుకు చింతిస్తున్నామని తెల్పి, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు తమ కోరికను పునరుద్ఘాటించారు.

నూజివీడులో యువజన కాంగ్రెసు రాజకీయసభలు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 20: నూజివీడులో తాలూకా, పట్టణ, యువజన కాంగ్రెసు రాజకీయ మహాసభలు మే నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. కాసనసభ్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షులుగా శ్రీయుతులు ఆర్. అచ్యుతరామయ్య, వేముల కూర్మయ్య, జి. రాజారావు, టి. లక్ష్మీనరసయ్య, చదలవాడ పిచ్చయ్య, కె. వెంకటాచార్యులు, శ్రీమతి డాక్టర్ కె. అచ్చమాంబ, వి. కమలాకుమారిలో ఆహ్వానసంఘం ఏర్పడింది. చంద్రయ్యనగర్‌లో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, కె. బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి ప్రభృతులు ఈ సభల్లో పాల్గొంటారు.

తారీఖులు

హైదరాబాదు

హైదరాబాద్, ఏప్రిల్ 26: శ్రీ కొత్తపల్లి సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1 నన్నబియ్యం	67/76
2 దొడ్డుబియ్యం	53/54
3 అక్కుళ్ళు బియ్యం	55/57.50
4 సంబక్కి 19 బియ్యం	54/57
5 గొట్టిబియ్యం	49/51
6 నెం. 24 బియ్యం	66/67
7 ఎస్. కె. కే. బియ్యం	62/65
8 కునుము బియ్యం	55/60
9 కె 12బియ్యం	59/60
10 ఢిల్లీ భోగాలుబియ్యం	59/60
11 తెల్ల జొన్నలు	36/9
12 పాప్ జొన్నలు	29/33
13 పచ్చ జొన్నలు	32,50/34.50
14 పనుపు	95/97
15 కందులు	39/42
16 ఎర్ర కందులు	34/38
17 పెసలు	53/57
18 మినుములు	50/56
19 లంకలు	
20 శనగలు	44 50/45
21 ఉలవలు	33/25
22 బెల్లము	25/34
23 మిర్చి	100/140
24 చింతపండు	57/85
25 ఉలి గడ్డ	9/12
26 గోధుమలు	52 55
27 ఎర్ర గోధుమలు	42/48
28 కుక్క గోధుమలు	52/54
29 కునుములు	51/54
30 నువ్వులు	130/160
31 ఇలాతి పలుకు చిన్నవి	85/87
32 ఇలాతి పప్పు పెద్దది	116
33 ఆముదాలు	65 75
34 వత్తిగింజలు	85/37 50
35 నూనె	21 75
36 పెద్ద కందిపప్పు	55/56
37 చిన్న కందిపప్పు	51/52
38 పెసరపప్పు	71/73
39 శనగ పప్పు	71/74
40 నీవ శనగపప్పు	53/54
41 మినపప్పు	35/38
42 లంక పప్పు	36/38
43 ధనియాలు	85/87
44 ఇలాతికాయ	64 00

బంగారు మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 26: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబ

రష్యానుంచి 5 లక్షల చేతి గడియారాల దిగుమతి

జ్యూరిచ్‌లో ప్రభుత్వ వాణిజ్యసంస్థ కార్యాలయం: రష్యానుంచి 30 లక్షల పెట్రోలియం సరుకులు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: రష్యానుంచి 5 లక్షల చౌకరకం చేతిగడియారాలను భారతప్రభుత్వం దిగుమతి చేసుకుంటున్నది. ప్రభుత్వ వాణిజ్యసంస్థ ద్వారా ఇది జరుగుతుంది. కొన్నాళ్లుగా గడియారాల దిగుమతులను నిషేధించి వున్నారు. అందువల్ల కొరత ఏర్పడింది.

ఎగుమతులు పెంచడానికి గాను ప్రభుత్వ వాణిజ్యసంస్థ స్విస్ రాజధాని జ్యూరిచ్‌లో ఒక కార్యాలయం నెలకొల్పనున్నది. ఇంతవరకు కమ్యూనిస్టు రాజ్యాలతోనే వాణిజ్యం ఎక్కువగా సాగిస్తున్నది. ఇప్పుడు ఈ కార్యాలయం నెలకొల్పటంతో పాశ్చాత్య రాజ్యాలతో వ్యాపారం వృద్ధికి ప్రయత్నాలు జరుగుతాయి.

రష్యానుంచి 80 లక్షల గ్యాలన్ల పెట్రోలియం సరుకులతో "ఎల్ జస్క్" అనే చమురు ట్యాంకరు నేడు బొంబాయి రేవు చేరుకుంది. ఇందులో 2873521 గ్యాలన్ల మేలురకం కిరసనాయిలు, 709920 గ్యాలన్ల హైస్పీడ్ డీజెల్ చమురు, వున్నాయి. భారత-సోవియట్ వాణిజ్య ఒప్పందాన్ననుసరించి ఈ కొనుగోలు జరిగింది.



అన్నపూర్ణావారి వెలుగునీడలు ఈనెల 16 న విజయవాడ అలంకార్‌లో శత దినోత్సవం జరుపుకొన్న సందర్భములో ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య.

"ముఠాకలహాలకు అధిష్ఠాన వర్గాన్ని నిందించతగదు"

రాష్ట్రకాంగ్రెస్ యువజన కార్యకర్తలకు శ్రీమతి ఇందిరాగాంధి హితవు

విజయవాడ, ఏప్రిల్ 25: "రాష్ట్ర కాంగ్రెసులో యిప్పుడున్న కలహాలకు" కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని ఆక్షేపించడం తగదని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ కొంతమంది యువజన కాంగ్రెసు కార్యకర్తలను మందలించారు.

కాంగ్రెసు అగ్రనాయకులతో మొదటినుంచీ తా నెంతో సన్నిహిత సంబంధాన్ని కలిగి వున్నానని తాను చేసినతప్పులకు అధిష్ఠానవర్గాన్ని ఆక్షేపించడం సమంజసం కాదని శ్రీమతి ఇందిర అన్నారు. (ఇందిరా గాంధి ప్రసంగంలో చాలా భాగం నిన్ననే ప్రచురించాం—సం)

వివిధ జిల్లాలనుంచి వచ్చిన కార్యకర్తలు తమప్రాంతాలలో జరిగిన కార్యకలాపాలను వివరిస్తూ నివేదికలు చదివిన తరువాత 'పని చాలా తక్కువ' జరిగిందని శ్రీమతి ఇందిరాగాంధి తమ అసంతృప్తిని వెల్లడించారు. దానిపై చాలామంది కార్యకర్తలు నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాన్ని కలిగించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

కొంతమంది కార్యకర్తలు రాష్ట్ర మంత్రుల మధ్య నున్న 'విభేదాలను' ప్రస్తావించి "రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలు ఈవిధంగా వుండడానికి" కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారు బాధ్యులని అగోపించారు. వెంటనే శ్రీమతి ఇందిర వారిని తీవ్రంగా మందలించారు.

తాము ఢిల్లీనుంచి విజయవాడవరకు ఇంతదూరం కలహాలు కొట్లాటలు వినడానికి రాలేదని తమ తమ బాధకు బాధలు అర్థం చేసుకొని దానికి తగిన పనులు చెయ్యడానికి వచ్చామని శ్రీమతి ఇందిర అన్నారు. అందరూ కలిసి కటువుగా దేశాన్ని పోషిస్తు సమాజ నిర్మాణ మార్గాన నడిపించాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆర్థికమంత్రి శ్రీ కొను బ్రహ్మానంద రెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ కె. వి. నరసింగరావు, అఖిలభారతి యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీరామలాల్ పరీఖ్, ఆంధ్రప్రదేశ్ కాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. గాజు ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

(ఈ పుస్తకంలో ముందు భాగాన్ని నిన్న ప్రచురించాం.)

"ముఠా రాజకీయ పేత్తలకు జైలు శిక్ష"

ఇందిరా గాంధి సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 26: "ముఠా రాజకీయాలను నిర్మూలించాలంటే అటువంటి వ్యక్తులకు జైలు శిక్ష విధించాలి" అని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. 1921 నుంచి కాంగ్రెసులోవున్న భేదాభిప్రాయాలను ప్రస్తావిస్తూ ఈవిభేదాలు అత్యున్నత స్థాయికి చేరాక వొక పెద్దఉద్యమం లేచి అందరూ అరెస్టు అయేవారని చెప్పారు. జైళ్లలో వుండి కీచులాడుకున్నందువల్ల లాభం వుండేది కాదని బయటి ప్రపంచాన్ని గురించి ఆలోచించడం నిరుపయోగమయేదని అన్నారు.

"ముఠా రాజకీయాలలో తలదూర్చే వారిని అరెస్టుచేస్తే సమస్య పరిష్కారమవుతుందని నేననుకుంటున్నాను" అని వ్యంగ్య ధోరణిలో అన్నారు శ్రీమతి ఇందిరా గాంధి

గ్రామాధికార్ల సత్యాగ్రహం

నెల్లూరు తాలూకా సంఘ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 25: నెల్లూరు తాలూకా గ్రామాధికారుల నిన్నటి ఇక్కడ శ్రీ ఆకెం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన సమావేశమయ్యారు. మాజీమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభలో పెక్కు తీర్మానాలు జరిగాయి. రాయలసీమ గ్రామాధికారులపట్ల సానుభూతి ప్రకటించారు. గ్రామాధికారుల వంశపారంపర్యపు హక్కులు వుంచాలని, అలా వీలు కానప్పుడు 20 సంవత్సరాల జీతం పరిహారంగా ఇవ్వాలని, లోవరీ డివిజన్ గుమస్తాలతో సమానంగా జీతమివ్వాలని, ఇవి రానప్పుడు సత్యాగ్రహం ప్రారంభించాలని తీర్మానించారు.

ప్రయివేటు వైద్యశాలలు

కనీస ప్రమాణాల ఏర్పాటుకు నమూనా బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: ప్రయివేటు నర్సింగ్ హోంలు, వైద్యశాలలను క్రమబద్ధం చేయటానికి కేంద్రప్రభుత్వం ఒక నమూనా ముసాయిదాబిల్లును తయారు చేస్తున్నది. ఈబిల్లురచన పూర్తికాగానే, ఈ పద్ధతిలో శాసనాలు చేసి అమలు జరపాలని భారతప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించనున్నది.

ఈ సంగతి, నేడు లోక్‌సభలో, కేంద్ర ఆరోగ్యమంత్రి, శ్రీ డి. పి. కర్మార్కర్ వెల్లడిచేశారు. నర్సింగ్ హోమ్‌లలో కొన్ని కనీస ప్రమాణాలు వుండాలని ఈ బిల్లు వుద్దేశిస్తుందని వారు తెల్పారు.

ఇంతవరకు, ఆంధ్రప్రదేశ్, కేరళ, వుత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలు ఈ ప్రతిపాదన తమకు అంగీకారమేనని సూచించాయి. మిగతా రాష్ట్రాలింకా నిర్ణయించుకోలేదని, మంత్రి తెల్పారు.

పేపరుమిల్లు మురుగునీటితో రాజమండ్రికి అనారోగ్యం

గోదావరిలోకి దానిని వదలడంపై పరిపాలక సంఘంలో విమర్శలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 22: రాజమండ్రి పేపరు మిల్లులోని రసాయనికాలతో కలిసిన మురుగునీరు గోదావరిలోకి వదలుటవల్ల నేనవిలో ప్రవాహం లేనందున స్నానాల రేవులోని నీరంతా కళ్లలమై ప్రజారోగ్యానికి భంగం తెస్తున్నదనే విషయం పౌరసభ పురపాలక సంఘ సమావేశంలో చర్చనీయాంశమైంది.

21-వ తేదీ మధ్యాహ్నం మూడు న్నరకు ఒక సమావేశం, నాలుగున్నరకు అత్యవసర సమావేశం, అయిదుగంటలకు మరొక సమావేశం కౌయిర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షతన జరిగాయి. రెండు సమావేశాలు ప్రతిపక్షాలవారు బహిష్కరించారు.

తొలి సమావేశంలో ప్రతిపక్షానికి చెందిన శ్రీ పంకాయల సుబ్బారావు పేపరుమిల్లు మురుగునీరు నదిలోకి వదలకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. అపటే నేనవిలో నీటిఎద్దడి వుంది. మునిసిపల్ పరిధిలో యంత్రాలోని ఒక బోటారు 78 వేల గ్యాలనుల నీరుతోజేది కాలిపోయి రెండు నెలలు అయినా దానిస్థానే మరొక దాని కోసం ఎదురుచూడకుండా మరమ్మతు చేయించి, నీటిఎద్దడి నివారించాలని కోరారు. శ్రీమతి శ్రీ లక్ష్మి నీటిఎద్దడి వల్ల కౌన్సిలర్లు ప్రజలకు సమాధానం చెప్పలేక బాధపడవలసి వస్తున్నదన్నారు.

కమీషనరు శ్రీ బషీరు అహమ్మద్ పేపరుమిల్లు మురుగునీరు నదిలోకి వదలడంవిషయంలో బాధ్యత ఎవరిదనేది నిర్ణయించలేకుండా వున్నామని, అయినా ప్రభుత్వోద్యోగివిగాద కేసుపెట్టడానికి ప్రభుత్వానుమతి కావాలి కనక అందుకు వ్రాశామని, కనక అధికారులు ఏమీ చర్యతీసుకోవలేదనడం సబబు కాదని చెప్పారు.

పట్టణంలో నీటిసరఫరా కక్కి 18 లక్షల గ్యాలనులని, అంతనీరు ఇప్పుడు సరఫరా అవుతున్నదని, నేనవికొరతవల్ల కొవలసి వస్తున్నదని, అందుకు అధికారులను బాధ్యులుగా చేయడం ధర్మంకాదన్నారు. అవసరమైన ఎలక్ట్రిక్ మోటారు తీసుకురావడానికి ఏ మునిసిపాలిటీలోను ఆదనంగా అందుబాటులో లేవన్నారు.

అల్లరి జరిగినచోట్ల అధికార్ల బదిలీ

నెహ్రూ సూచనపై డా. కట్జూ వివరణ

భోపాల్, ఏప్రిల్ 25: పెద్దపెద్ద గందరగోళాలు జరిగిన ప్రాంతాలనుంచి కొందరు కొందరు అధికారులను తక్షణం యితర ప్రాంతాలకు బదిలీచేసే ఒక సంప్రదాయాన్ని నెలకొల్పాలన్న శ్రీ నెహ్రూ సూచనను మధ్యప్రదేశ్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ గతరాత్రి యిక్కడ ప్రకటించారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సంఘము, శాసనసభా కాంగ్రెస్‌పక్షాల సమిష్టి సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రం నుంచి కులతత్వాన్ని నిర్మూలించటానికి కాంగ్రెస్‌వాదులు శక్తికొలదీ కృషి చేయవలసినదిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

తెగాదాలు చెలరేగిన ప్రాంతాల్లోని అధికారులను మామూలు పద్ధతిలో బదిలీ చేయటానికి వీలైతే, అట్లా చేయటానికి తమకు ఏ విధమైన అభ్యంతరము లేదనీ గానీ ఉండదన్నారు.

శాంతిభద్రతల రక్షణకు యీ అధికారులు బాధ్యులై వందువల్ల అట్లా బదిలీలు చేసినప్పుడు అలాంటి అధికారుల నైతిక ప్రవృత్తి దెబ్బతినకుండా చూడటం ముఖ్యంగా గమనించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

సింహళంలో తమిళ ఉద్యమం

వారంరోజులలో నెహ్రూ ప్రకటన చేయకపోతే మద్రాసు రాష్ట్రంలో సత్యాగ్రహం

మద్రాసు, ఏప్రిల్ 25: వారంరోజులలోగా సింహళములో జరుగుతున్న సంఘటనలు గురించి భారతప్రభుత్వ దృక్పథమును వివరిస్తూ ప్రధాన మంత్రినుండి విస్పష్టమైన ప్రకటన రాకపోతే త్వరలోనే కేంద్రానికి వ్యతిరేకముగా గట్టి వ్యాప్తముగా వుద్యమమును ప్రారంభించవలసి వస్తుందని తమిళ అరసుకజగం కార్యదర్శి శ్రీయం. పి. శివజ్ఞానం గ్రామణి నేడు ఇక్కడ చెప్పారు.

సింహళములోని తమిళ సోదరులు పడుతున్న కష్టాలను గమనించి ఈ విషయంలో కేంద్రాన్ని చర్య తీసుకోనేటట్లు చేయవలసిందిగా శ్రీ గ్రామణి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇవాళ ఉదయం ఇక్కడ సింహళ అసిస్టెంటు హై కమిషనర్ కార్యాలయం ముందు తమిళ అరసు కజగం వాలంటీర్లు 800 మంది 80 నిమిషాల పాటు ప్రదర్శనం చేశారు.

నూత్న జీవితం నూత్న అవసరాలు

ఈమధ్యకు పెట్టినిత్తులకు ఒక చక్కని బాటి ఎంతైనా అవసరము గ్రాగడానికి రుచికరంగా ఉంది. వినో మాల్టు దేహానికి పోషకశక్తిని పరుకూర్చి, ఆకలిని పెంపొందించి, తీర్థశక్తిని వృద్ధి చేసి, ఆరోగ్యమును బలపరుస్తుంది. గర్భవతులకు, బాలింతలకు గూడ సమానంగా పని కొస్తుంది.

వినో మాల్టు

కెంగారీ ఇమ్యూనిటీ కంపెనీ, లిమిటెడ్



హ్యూమ్ పైపులు ప్రతి పనికి లభించును



(i) రైల్వే, రోడ్డు, కల్వర్టులకు, మురుగునీరు కాల్వలకు, నీటిపారుదలకు, నీటి సప్లయి కాల్వలకు హ్యూమ్ పైపులు ఆదర్శమైనవి.

(ii) హ్యూమ్ పైపులలో హ్యూమిసెలోజినియస్ పైపులు శ్రేష్ఠమైనవి. ఇవి కరెంటుచేత వెల్డుచేయబడిన ఉక్కు పట్టములు, తక్కువ నీటితో కలిసిన కాంక్రీటు మిక్చరు వాడుచోట్ల, నిలకడ, బలము నిచ్చును.

(iii) అధిక వొత్తిడితో తయారైన కాంక్రీటు పైపులు పరపమైనవి. ఒత్తిడి తక్కిడి తట్టుకొని నిలువగలవు.

(iv) ఉక్కు పైపులు, 480 అడుగులు అంతకు పై ఎత్తులకు నీరుతో నుంచబడు పరపుగల వారికి పక్కనకు చాలా ఉపయోగకరమైనవి.

ఇండియా, సిలోన్ నందంతటా ఫ్యాక్టరీలు గలవు.

ఇండియా హ్యూమ్ పైపు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: కన్‌స్ట్రక్షన్ హౌస్, బ్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

మద్రాసు బ్రాంచి ఆఫీసు: ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్. పైలూరు, మద్రాసు. ఫోన్: 71476.

హైదరాబాద్ బ్రాంచి ఆఫీసు: పోస్టుబాక్సు నెం. 104. హైదరాబాద్ (దక్కన్) ఫోన్: 2888.

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబులు, జ్వరము, పల్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.

2. అనాసిన్ పరమం బోల్లను శమనపరచును. అనాసిన్ పరమం విగువును చాలాగుణవంతంగా పద్దలించి మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.

3. అనాసిన్ పరమమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అవంతరం తరుచుగా వంతవింత పీతపమును పోగొట్టును.

4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ మాత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరమును తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా నీలా చేయబడినట్టి 2 విళ్లబగం పెల్లోపేన్ స్కాకెట్లలోనూ ఉబుంబముకోసం 32 విళ్లబగం దోర-విరోధక పీసాలోను కొనుగుచున్నది.

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

Parle's Gluco BISCUITS సర్వోత్తమం!

రుచికరమైనవి పుష్టికరమైనవి మరియు విటమిను చేర్చబడినవి!

పార్లేవారి గ్లూకో బిస్కట్టు

భారతదేశమందు అట్టి రకపు ఒక్కటే గుర్తుగల ఏ బిస్కట్లకంటే అత్యధికంగా అమ్మకమగు చున్నవి!

పార్లే ప్రోడక్ట్స్ మేన్యుఫేక్చరింగ్ కా. ప్రైవేట్ లి., బొంబాయి-57

ఆసిలేటింగ్ పంకాలలో ఇది ఒక్కటే

అంత తక్కువ ధర



ఆసిలేటింగ్ 12" ఏ.సీ. టేబిలు పంకా.

కొనుటలు వేగి కొనగుటవలను, అద్భుత కార్యనిర్వహణ, తక్కువ కరెంటు అర్పువల్ల ఈ మాడెలు సర్వ విధములో కొనదగినది.

వాయిదా పద్ధతి మీద గూడా దొరకును.

రూ. 65 ఎక్సైజు డ్యూటీ. తదితర ప్రాంతీయ పన్నులు అదనము.

ఉషా

నాణ్యతకు పెట్టింది పేరు.

కే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

VF-61-7EL.

ఏజెంట్లు: (1) మెసర్సు ఏజెంట్స్ & డిస్ట్రిబ్యూటర్సు (ప్రైవేట్) లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1 (2) మెసర్సు ఏజెంట్స్ & డిస్ట్రిబ్యూటర్సు (ప్రైవేట్) లిమిటెడ్, కేరళవర్మ బిల్డింగ్సు, మహాత్మా గాంధీ రోడ్, ఎర్నాకుళం.

సమర్థనీయమైన ఫిలిప్స్ వారి సర్వీసు మీ కెంత లాభదాయకమో తెలుసుకోండి

లాభదాయకమో తెలుసుకోండి

ఒకసారి ఫిలిప్స్ బాతాదారుడైతే, ఎప్పుడూ అయిన ఫిలిప్స్ బాతాదారుడే. కాగా మీరు ఫిలిప్స్ రేడియో ఎక్కడ కొన్నప్పటికీ, దేశంలో మరెక్కడైనా ఫిలిప్స్ డీలర్ మీకు సర్వీసు చేయగలడు.

మీకు నమ్మదగిన సలహానిచ్చి, మీరు సంతృప్తికరంగా సమాధానమయిన ఖరీదుకే సర్వీసు చేయడానికి తగ్గట్టుగా ప్రతి ఫిలిప్స్ డీలర్ సాంకేతికంగా తగు శిక్షణ పొందివున్నాడు.

మీరు కొన్న రేడియోతో మీరు పరిపూర్ణానందం పొందేటట్టు అతడు చేయగలడని మీరు విశ్వసించవచ్చు.

ఫిలిప్స్ ప్రత్యేకతలు:
- ఉత్పత్తి సమయంలో ప్రతి విడిభాగంలోను నాణ్యత పరీక్షలు
- విశిష్ట రకాల దరంలో అనేక రకాల రేడియోలు
- మీకు ఎక్కడ రేడియోను కొన్నా మరెక్కడైనా సర్వీసుకు సౌకర్యం
- దేశం మొత్తంలో విస్తారంగా డీలర్లు కలిగివున్న రేడియో

MPH 123 TB

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

ధ్వనిలో కొత్త ప్రపంచం

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
1961 సం॥ ఏప్రిల్ 27 గురువారం.
గు॥ ద్వాదశి. రా. 12-80; ఉత్తరఫల్గుణి తె. 4-34; వర్జ్యం ప. 10-28 ల 12-6కు.
శు॥ త్రయోదశి ఏప్రిల్ 28 శుక్రవారం
శు॥ త్రయోదశి రా. 1-8; హస్త తె. 2-29; వర్జ్యం ప. 1-11 ల 2-51కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొప్పరించిన
పరపర శుద్ధియును దప్పు మదంబుక రగు బా
హారుంతు వని పేయుకునికి
వరాయుధము పరమధర్మపథముల్ తెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
గురువారం

ఆల్జీరియా

ఆల్జీరియాచరిత్ర విచిత్రమైంది. ముఖ్యంగా రెండో ప్రపంచయుద్ధం ముగిసిన తర్వాతనుంచి ఆ చరిత్ర విచిత్రమైన రూపాన్ని ధరిస్తూ వచ్చింది. ఒకప్రక్క తమకు సంపూర్ణస్వాతంత్ర్యం కావాలని ఆల్జీరియన్‌లు కోరుతూవుంటే, ఇంకోప్రక్క ఫ్రాన్సులోని మితవాదులు, సోషలిస్టులు, ఆల్జీరియాలో నివాసం ఏర్పాటు చేసుకున్న ఫ్రెంచివారు అల్జీరియాకు స్వాతంత్ర్యం ఏమిటని దానిని ఫ్రాన్సులో ఒకభాగంగా ఒక రాష్ట్రంగా వుంచాలని ఇంకోప్రక్క పట్టుబడుతూ వున్నారు. ఇట్లా ఈ పోరాటం సాగుతూనే వుంది. అయితే ఇందులో కొన్ని అవస్థాభేదాలు వున్నాయి. మొదటి అవస్థ రెండో ప్రపంచయుద్ధం ముగిసిన దగ్గర నుంచి 1947 దాకా అనుకోవచ్చు. 1947 లో ఫ్రెంచి పార్లమెంటు అల్జీరియన్‌లకు ఫ్రెంచి పార్లమెంటుకు సభ్యులను పంపే అధికారాన్ని ప్రసాదించింది.

ఆతర్వాత 11 సంవత్సరాలు ఈ పోరాటం ఇంకోవిధంగా సాగింది. ఆల్జీరియా ప్రజలు స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగిస్తూనే వున్నారు. ఈ లోగా మొరాక్కో, ట్యునీషియాలవంటి దేశాలు ఫ్రాన్సువల్ల స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి. అందువల్ల ఆల్జీరియా స్వాతంత్ర్యపోరాటం తీవ్రతరమైంది. ఫ్రాన్సులోగూడా ఆల్జీరియాకు స్వయంనిర్ణయాధికారం ఇస్తే బాగుంటుందేమోనన్న ఆలోచనలు బయలుదేరాయి. ఇది ఆల్జీరియాలోని ఫ్రెంచి సేనానులకు ఎంత మాత్రం ఇష్టంలేదు. అందువల్ల ఆసైన్యం తాలూకు నాయకులు 1958 లో ఫ్రాన్సుపై తిరుగుబాటుచేశారు. నాల్గవ రిపబ్లిక్‌ను పడగొట్టి, జనరల్ డిగాల్ అధ్యక్షుడుగా ఐదవ రిపబ్లిక్ ఏర్పడ్డానికి దారి చేశారు. కాని వారి ఆశలు అందువల్ల సఫలం కాలేదు.

జనరల్ డిగాల్ అధికారంలోకి రావడంతో ఆల్జీరియా వ్యవహారం మూడో అవస్థలో ప్రవేశించింది. ఇక్కడ గూడా స్వయం నిర్ణయాధికారం ప్రసక్తే ప్రబలమైంది. పూర్వం కంటే క్రొత్తపద్ధతులలో జనరల్ డిగాల్ ఈ స్వయంనిర్ణయ సూత్రాన్ని అమలు జరపడానికి పూనుకున్నారు. ఇది చూచి ఆల్జీరియాలోని ఫ్రెంచిజనం కంటగించుకున్నారు. 1959 నవంబరులో ఐక్యసమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. వీరి ఆశయాలు ఇవి: (1) స్వయంనిర్ణయాధికారం అల్జీరియాకు పనికిరాదు. (2) తిరుగుబాటుదార్లతో, అనగా అల్జీరియన్ జాతీయవాదులతో ఫ్రెంచి ప్రభుత్వం మంతనాలు జరుపకూడదు. వీరి ఈ కోరికలకు అర్థంవుంది. జనరల్ డిగాల్ అల్జీరియా జాతీయనాయకులతో మంతనాలకు నిజంగానే పూనిక వహించారు.

దీనితో అల్జీరియాలో ఫ్రెంచివారు తిరిగి ఇంకో తిరుగుబాటును లేవదీశారు. అయితే ఇప్పుడు దీనికి సైన్యంనాయకత్వం లేదు. కొంతమంది పిడి, మితవాదులు నాయకత్వం వహించారు. ఇది 1960 జనవరి 24-న ప్రారంభమైంది; 1960ఫిబ్రవరి 1 కల్లా అంతం అయిపోయింది. జనరల్ డిగాల్ ఈ ప్రతిపక్ష ఉద్యమాన్ని చెలరేగనీయలేదు.

1958 లో సైన్యం తిరుగుబాటు అనంతరం అల్జీరియాలో పరిస్థితులుగూడా మారిపోయినాయి. అల్జీరియా జాతీయనాయకులు 1958 సెప్టెంబరులో స్వతంత్రప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈప్రభుత్వాన్ని ఆరబ్ రాజ్యాలు, కొన్ని కమ్యూనిస్టు రాజ్యాలు పాకిస్తాన్ కూడా గుర్తించాయి. అందుచేత పరిస్థితి మారిపోయింది. జనరల్ డిగాల్‌కు ఈ స్వతంత్ర ప్రభుత్వ ప్రతినిధులతో మంతనాలు సాగించవలసిన అవసరం కల్గింది. ఇట్లా అల్జీరియా చరిత్రలో మరో అవస్థకు అంకురార్పణ జరిగింది. వాస్తవ పరిస్థితులను గమనించి వీరితో మంతనాలకు జనరల్ డిగాల్ పూనుకొన్నారు. 1960జూన్‌లో ఇందుకు కొంత ప్రయత్నం కూడా జరిగింది. కాని ఫ్రెంచి ప్రభుత్వం మరతులకు జాతీయవాది ప్రభుత్వం ఆమోదించకపోవడంతో, ఆ సంప్రదింపులు తుదముట్టా కొనసాగలేదు.

అయితే జనరల్ డిగాల్ వ్యవహారాన్ని అంతటితో ఆపివేయలేదు. తిరిగి ఈ సంవత్సరంలోకూడా ఆల్జీరియా జాతీయనాయకులతో మంతనాలకు ప్రయత్నం కొనసాగించారు. తాను ప్రపంచిస్తున్న స్వయంనిర్ణయాధికార సూత్రాన్ని ఫ్రెంచిప్రజలచేత ఆమోదింపచేసిన అనంతరమే ఆయన ఇందుకు పూనుకున్నారు. అయితే ఆ సమావేశం ఇంకా జరక్కముందే ఇప్పుడు తిరిగి ఈ తిరుగుబాటు వచ్చింది. దీనిని తిరిగి ఫ్రెంచి సైన్యంలో ఒక వర్గం నాయకులు లేవదీశారు. కాని వారు జనరల్ డిగాల్ శక్తిని, ఫ్రెంచి సైన్యం దేశభక్తిని సరిగ్గా అంచనా వేసుకోలేదు. సైన్యం అంతా తమ వెనుక వుంటుందని ఈ తిరుగుబాటు నాయకులు అనుకున్నారు. కాని అట్లా జరగలేదు. పైగా వీరు ఫ్రాన్సులోనే అంతర్యుద్ధం తెచ్చిపెట్టగలమనుకున్నారు. అదికూడా సాగిరాలేదు.

అయితే ఇంతమాత్రంచేత ఆల్జీరియాసమస్య పరిష్కారంకాదు. ఆల్జీరియాప్రజలు పట్టి స్వయంనిర్ణయాధికారంతో సంతృప్తి చెందే రోజులు పోయినాయి. వారికి స్వాతంత్ర్యాన్ని ఇవ్వడం తప్ప ఇంకోమార్గం అక్కడ కన్పించదు. అయితే ఈ పని చేయాలంటే జనరల్ డిగాల్‌కు కష్టం అనిపించవచ్చు. ఇప్పుడు ఎదుర్కొంటున్న చిల్లర తిరుగుబాట్లను ఎదుర్కొనవలసికూడా రావచ్చు. కాని ఆల్జీరియాలో 41లక్షల సైన్యాన్ని పెట్టి ఇంకా ఎంతకాలం ఫ్రాన్సు యుద్ధం చేస్తుంది? ఈ రెండు దశాబ్దాల యుద్ధంవల్ల సైనికబలంతో ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యమని తేలిపోలేదా? ఇప్పుడు ధైర్యంతో తగునిర్ణయాలను చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

జాతీయ పునర్నిర్మాణ కృషిలో యువజన కాంగ్రెస్ బాధ్యత

వర్గకలహాలజోలికి పోక మాతృసంస్థకు తోడుగా ఉండాలని శ్రీమతి ఇందిర సలహా

విజయవాడ, ఏప్రిల్ 25: యువజనులు నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని, బరువుబాధ్యతలను నిర్వహించి, కష్టాల నెదుర్కొనే శక్తిని కలిగివుండాలని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ మాట్లాడుతూ విజ్ఞప్తిచేశారు.

నేటిరాత్రి సుమారు 50 వేల మంది హాజరయిన బహిరంగసభలో శ్రీమతి ఇందిర ఉపన్యసించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'పంత్ నగర్'లో జరిగిన ఈసభకు అనేకమంది స్త్రీలుకూడా వచ్చారు.

భారతయువకులు ఒక కార్యక్రమాన్ని తమ ముందుంచుకొని ప్రజలలోవున్న సాంఘికదృక్పథాన్ని మార్చాలనీ, దేశంలో భావైక్యత కలిగించడానికి పూనుకోవాలనీ విజ్ఞప్తిచేశారు.

యువతులు ముందుకురావాలి

పల్లెలలోను, పట్టణాలలోను నివసిస్తున్న స్త్రీలు ఏకమత్యంగా స్వతంత్ర భారతదేశంలో ప్రతికార్యానికిముందుకు వచ్చి పనిచేయాలని చెప్పారు.

మున్ముందు యువజన కాంగ్రెసు సదస్సు ఒక ప్రణాళికను తయారుచేసి, కాంగ్రెసుకు దోహదకారిగా వ్యవహరించగలదని తాము భావిస్తున్నామన్నారు.

మొట్టమొదట దేశంలో యువజనోద్యమ చరిత్రను, దాని పెరుగుదలను వివరిస్తూ దేశ స్వాతంత్ర్యోద్యమకాలంలో యువజనోద్యమం సరిగా కొనసాగలేదని స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతనే కాంగ్రెసు ఉన్నతాదర్శాలతో యువజనకాంగ్రెసును స్థాపించి దేశంలో యువకులను ఒకత్రాటిపై చేర్చిందని శ్రీమతి ఇందిరాగాంధి తెలియజేశారు. యువజనులనందర్నీ ఏకలక్ష్యం పూరితులను గా జేసి కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాలను ప్రచారం చేసేందుకు వొకవిధమయిన దోహదకారిగా యువజన కాంగ్రెసు రూపొందించబడిందని శ్రీమతి ఇందిర అన్నారు.

కలహాలు కాంగ్రెసులోనే కాదు....

కాంగ్రెసు పార్టీలో ప్రస్తుతమున్న వర్గకలహాలను ప్రస్తావిస్తూ, పార్టీకు ఆదర్శాలపై విభేదించినంతవరకు, ఈ కలహాలవల్ల నష్టమేమీ వుండదని అన్నారు.

"ఈ రోగం" కాంగ్రెసు సంస్థకొక్కదానికే పట్టుకోలేదని, కమ్యూనిస్టుపార్టీ, తదితర పార్టీలకుకూడా ఈ 'జాడ్యం' అంటుకుందని అన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ మహాసభలను గురించి ప్రస్తావిస్తూ, అతిముఖ్య విషయాలన్నింటిపైనా ఆపార్టీలో భేదాభిప్రాయాలున్నాయని, అటువంటి విభేదాలు దేశం యొక్క దృఢత్వాన్ని, దౌర్బల్యాన్ని కూడా తెలియజేస్తాయని శ్రీమతి ఇందిర అన్నారు. రాజకీయులకు ఎల్లప్పుడూ అత్యాశాపరులు, చైతన్యవంతులయిన ప్రజలు పాలొంటారని, అటువంటి వారు ఇతరుల అభిప్రాయాలను మన్నించక, వారిపై తమ ఆశయాలను రుద్దపూనుకుంటారని అన్నారు.

ఎన్ని కలహాలున్నప్పటికీ తృతీయ ప్రణాళిక అందరికీ సమానావకాశాలనిస్తుందనీ, అవిధంగా నిర్మాణాత్మక కార్యక్రమాలు రూపొందించబడినాయని అన్నారు. యువజన కాంగ్రెసు దేశానికి బాసటగా నిలచి, జాతీయ ప్రణాళికా కార్యక్రమాల అమలుకు ప్రజలను వివిధంగా జాగృతి మొనర్చి ప్రణాళికా విజయానికి తోడ్పడగలదని తాము శిక్షిస్తున్నామన్నారు.

కాంగ్రెసు ఆశయాదర్శాలను ప్రచారంచేయడమే కాక, యువజన కాంగ్రెసువారు భారతి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువంటి యితర సంస్థలతో సన్నిహిత సంబంధం కలిగివుండాలని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు.

చైనా దురాక్రమణపై కిమ్యూనిస్టుల ధోరణి

అరబ కమ్యూనిస్టుపార్టీ మహాసభ గురించి ప్రస్తావిస్తూ, కమ్యూనిస్టులమధ్య విభేదాలు "చైనా దురాక్రమణవంటి" భారత జాతీయైక్యతకు చెందిన విషయాలపైనేనని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. అంతిముఖ్యమయిన సమస్యపైవారు అభిప్రాయ భేదాలను కలిగివుండటం అసాధారణమయిన విషయమని, చైనాను వారు బహిరంగంగా బలపరచి, మన స్వాతంత్ర్యానికి ముప్పు తలపెట్టారని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం జాతీయ జీవనాన్ని విచ్ఛేదం చేస్తుందని, కలహాలను మరింత ఎక్కువచేయడానికి తోడ్పడుతుందని అన్నారు. కాంగ్రెస్‌లోని అభ్యుదయకరమయిన అంశాలతో వారు ఎల్లప్పుడూ సహకారంపై చేసే నినాదాలు, ప్రచారంలో ప్రజలను మోసంచేయడానికేగాని మరొకందుకు కాదని చెప్పారు. తాము కాంగ్రెసు అధ్యక్షులుగా వున్న రోజుల్లో, ప్రాజక్టులవంటి నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని కాంగ్రెసుకు తోడ్పడవలసినదిగా ప్రతిపక్షాల వారిని ఆహ్వానించామన్నారు. కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే ఆ అవకాశాలను తన స్వంత ప్రయోజనాలకు వినియోగించుకుందని శ్రీమతి ఇందిర అన్నారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం అంటూ కమ్యూనిస్టులు చేసే ఆకర్షణీయయిన నినాదాలు విని ప్రజలు మోసపోకూడదని హెచ్చరించారు. అటువంటి నినాదాల వెనకవున్న కపటత్వం కేరళలో కమ్యూనిస్టుల పరిపాలనలో బట్టబయలయిందని చెప్పారు. "కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి" అనే సాకులో వివిధ సమస్యలపై తమ అపజయాలను కప్పిపుచ్చేవారని, ఎంతో స్వల్పకార్యం సాధించినా దానిని గోరంతలు కొండంతలుచేసి చెప్పేవారని శ్రీమతి ఇందిరాగాంధి విమర్శించారు. ప్రజాక్షేమానికి జాతీయ ప్రణాళికల ద్వారా కాంగ్రెసు సాధించిందేమీ లేదని కమ్యూనిస్టుపార్టీ ఎల్లప్పుడూ చెపుతూవచ్చిందని, స్వాతంత్ర్యం తరువాత అన్ని రంగాలలోను, భారత్ సాధించిన అభివృద్ధిని గురించి రష్యాతోకూడా అనేకమంది విదేశీయులు చెప్పిన దానికి యిదిపూర్తి వ్యతిరేకమని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. తరువాతి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ యువకులు ఉద్రేకపూరితులు కాకుండా నిర్మాణ కార్యక్రమాల పాలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. అఖిలభారత యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీరామలాల్ పరీఖ్, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, తదితర రాష్ట్రమంత్రులుకూడా మాట్లాడారు.

సదస్సు జయప్రదంగా జరగాలని కోరుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ ఎ. కాశ్వేశ్వరరావు ప్రభృతులు సందేశాలు పంపారు.

శ్రీమతి ఇందిరాగాంధి నేటిరాత్రి రైలులో హైదరాబాదు బయలుదేరి వెళ్ళారు. అక్కడనుంచి ఢిల్లీ వెడతారు.

కట్టూ రాజీనామా ఇవ్వాలి

జమియత్ అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 26: జబల్‌పూరు కలహాలను అదుపులో పెట్టలేక పోయినందున ముఖ్యమంత్రి శ్రీ కైలాసనాథ్ కట్జూను రాజీనామా చేయాల్సిందిగా కేంద్రప్రభుత్వం కోరాలని శ్రీమతి ఇందిరా గాంధీకి జమియత్ ఉల్ ఉలేమా, ఆంధ్రశాఖ, సమర్పించిన వినతి పత్రంలో కోరింది. ప్రతినిధివర్గానికి శ్రీయస్. యం. మహన్ నాయకత్వం వహించారు.

సకాలంలో అల్పసంఖ్యాకులకు సహాయం అందించినందుకు శ్రీమతి ఇందిరను అభినందిస్తూ, భోపాల్ లో అల్లర్లు లేపినవారిని పరిగణించి వుంటే జబల్‌పూర్, సాగర్, లలో మతవాదులు తలెత్తేవారు కారని ఇందులో పేర్కొన్నారు.

అల్లర్ల విచారణకు నియమింపబడ్డ సంఘంలో కల్లోల ప్రాంతాలకు చెందిన ముస్లిం సభ్యులుగా తీసుకోవాలని సమితి జరిమానాలు విధించి, అల్పసంఖ్యాకులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కేంద్రరాష్ట్ర శాసనసభలలో ముస్లింలకు హెచ్చుప్రాతినిధ్య మివ్వాలని సూచించారు.

మజ్లిస్ - తిమార్ - ఎ-మిల్లత్ సమర్పించిన ఒక వినతిపత్రంలో మత తత్వవాదం పుటకురుపు వ్యాధివంటిదని, తన శ్రద్ధతో దీన్ని ఎదుర్కోకపోతే, ముస్లింలు అధోగతి పాలు కాగలరని హెచ్చరించారు.

మద్యనిషేధం రద్దుకు గీత పారిశ్రామికుల ఉద్యమం

శ్రీ గౌతు లచ్చన్న ప్రకటన: మే నెల గుంటూరుసభలో తుది నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 23: గీత పారిశ్రామిక నాయకుడు, స్వతంత్ర పార్టీ ప్రముఖుడు శ్రీ గౌతు లచ్చన్న ఇక్కడ మాట్లాడుతూ అవినీతికి అవకాశమిస్తూ, ఆర్థికంగా నష్టంతెస్తూ, ఆచరణలో నిష్ప్రయోజనంగా వున్న మద్యనిషేధాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాపితంగా ఆందోళనను త్వరలో తమ గీత పారిశ్రామిక సంఘం ప్రారంభించనున్నదని ప్రకటించారు.

నిన్నరాత్రి దోసకాయల పల్లిలో శ్రీ పెండ్యాల సత్యం అధ్యక్షతన జరిగినసభలో ఆయన మాట్లాడుతూ మే నెలలో గుంటూరులో జరగనున్న సమావేశంలో తమ భవిష్యత్కార్య క్రమం నిర్ణయం కాగలదన్నారు.

మద్య నిషేధం విఫలమైనట్టు గృహపడినదని, దొంగసారాయి కాచడం వగైరా అవినీతి చర్యలకు అస్కారమిస్తున్నందున దానిని రద్దుచేయడం మంచిదని శ్రీ లచ్చన్న అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం సోషలిజం నినాదంతో వ్యక్తి జీవితంలోని వ్యవసాయిక, పారిశ్రామిక, వర్తక వ్యవహారాలలో కలగజేసుకుంటున్నదని విమర్శించారు. వేరే గత్యంతరంలేక కార్మికులు చేసే సమ్మెను స్వతంత్రపార్టీ బలపరుస్తుందన్నారు.

ఎంతకాలం ఫ్రాన్సు యుద్ధం చేస్తుంది? ఈ రెండు దశాబ్దాల యుద్ధంవల్ల సైనికబలంతో ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యమని తేలిపోలేదా? ఇప్పుడు ధైర్యంతో తగునిర్ణయాలను చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

బస్తర్ జిల్లాపై ప్రభుత్వం నిఘా

మహారాజా విడుదలవల్ల అల్లర్లురేగకుండా జాగ్రత్త

భోపాల్, ఏప్రిల్ 25: బస్తర్ మాజీరాజా శ్రీ ప్రవీణచంద్ భంజ్ దేవ్ నరసింఘడ్ జైలునుండి గతిసాయంత్రం విడుదలై వాకట్ మధ్యప్రదేశ్ ప్రభుత్వం బస్తర్ జిల్లాపై నిఘా వుంచినట్లు తెలిసింది.

ఆజిల్లాలో బహుశః జరిగే ఎలాంటి సంఘటనలైనా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి డా॥ కట్జూ బస్తర్‌లోని జిల్లా అధికారులతో టెలిఫోనుద్వారా సంబంధం పెట్టుకున్నట్లు తెలుస్తున్నది.

బస్తర్ జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి మామూలుగా వున్నట్లు అధికారికవర్గాలు తెలియజేయబడింది.

గతినెల కొంతమంది ఆదివాసులు ప్రారంభించిన ఉద్యమ సందర్భంగా ఇంతవరకు బస్తర్ జిల్లాలో "నిరోధక చర్య"గా 180 మందిని అరెస్టుచేశారు.

గతరాత్రి ఇక్కడికివచ్చిన ప్రవీణచంద్ భంజ్ దేవ్ - వెనుకటి మధ్యప్రదేశ్ మంత్రి, ప్రస్తుతం స్వతంత్ర పార్టీ నాయకుడు అయిన రామేశ్వర అగ్నిహోత్రి అతిథిగా వుంటున్నారు.

నరసింఘడ్ జైలునుండి విడుదలచేసే సమయంలో శ్రీ భంజ్ దేవ్‌కు ప్రయాణ ఖర్చులకు గాను కొంతడబ్బు ఇచ్చారు.

శ్రీ భంజ్ దేవ్ ఎస్టేట్ అంతా కోర్టు అధీనంలో వుంది.

ఎక్కువ ప్రశ్నలడిగే వారికి బహుమతి

రాజ్యసభలో రాధాకృష్ణన్ ఛలోక్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: బహుమతి పొందిన చలనచిత్ర కథారచయితలకు ప్రభుత్వ బహుమానాలు ఏర్పాటుచేయాలని సూచనలు వచ్చినట్లు డా॥ కేస్కర్, రాజ్యసభలో వెల్లడిచేశారు. యీ విషయంలో ప్రభుత్వ మింకా ఏ నిర్ణయానికి రాలేదు. కాని దీనివల్ల మరికొంతమందికి బహుమతు లివ్వబడాలనే ప్రతిపాదనలు తలెత్తుతాయని గుర్తించుకోవాలని, దీనికయ్యే వ్యయాన్నికూడా ఆలోచించుకోవాలని వారు తెల్పారు.

ప్రభుత్వ బహుమతుల విషయంలో, డా॥ కేస్కర్ అభిప్రాయాలను సవాలుచేస్తూ శ్రీభూపేశ్ గుప్తా అనేక అనుబంధ ప్రశ్నలతో పేధిస్తుండగా రాజ్యసభ అధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్, యెక్కువ ప్రశ్నలు వేసిన శాసన సభ్యుడికొక ప్రభుత్వ బహుమానం ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఛలోక్తి విసరగా సభలో నవ్వులు చెలరేగాయి.

మగవాడుగా మారుతున్న మగువ

తిరుచినాపల్లి, ఏప్రిల్ 25: మగవాడుగా మారుతున్న ఒక 18 ఏళ్ళ హరిజన యువతి, మరియాయిని నిన్న ఇక్కడి జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు.

ఆమె జన్మస్థానం ముసిరి తాలూకాలోని ఒకగ్రామం. అచటి నుండి ఆమెను తండ్రి, పినతండ్రి ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆమెలో మగలక్షణాలు కనపడటం ఆకస్మికంగా జరిగిందని వారు డాక్టర్లకు తెలిపారు.

పరిశీలనార్థం ఆమెను ఆస్పత్రిలో వుంచారు.

లేఖలు

ఇ. ఎస్. ఎల్. సి. పరీక్ష

ఆర్యా, 1961-వ సంవత్సరము ఏప్రిల్ నెలలో జరిగిన ఇ. ఎస్. ఎల్. సి. పరీక్షకు ఇచ్చిన తెలుగు ప్రశ్నపత్రములో అతిగతి విద్యార్థులకు మించినరీతిగా ప్రశ్నలు తయారుచేయబడినవి. ఉదాహరణకు (2) అందివ్వబడిన ప్రశ్నలలో "హంపీ శిథిలములు, శిల్పచార్యుల ప్రజ్ఞలను గురించిన విశేషవర్ణనలు" అన్న ప్రశ్నలకు విద్యార్థులేమి వ్రాయవలెనో ఈప్రశ్న కర్థమేమో? చాలా తీతముగా యున్నది. మరియు (2 "ఈ క్రింది వచనమును చదివి, అందివ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము" అన్న ప్రశ్నలో క్రింద ఇవ్వబడిన ప్రశ్నలు యాక్షప్రశ్నలుగా నున్నవే గాని పైవచనములో వాటికి జవాబు చేదొరకవు, (3) ఇండివరశ్యాము అన్న పద్యములో రెండుపంక్తులిచ్చి ప్రతిపదార్థము వ్రాయుమంటే ఎంతవరకు వ్రాయవలెనో తోచదు.

ఇట్టి ప్రశ్నలచేత, దిగ్భ్రాంతులను చేసి 10-12ఏండ్ల బాలురకు సంకటపెట్టుట భావ్యముకాదు. గానప్రభుత్వము ఇందుపై యోచించి, తెలుగు పాఠ్యభాగమునకువచ్చిన మార్కులపై కొద్ది మార్కులను చేర్చుటయో లేక, నిష్పాయింపబడిన మార్కులను తగ్గింపు చేయుటయోచేసి బాలుర అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రార్థించుచున్నాము.

(నరసాపురం) —కె. కృష్ణప్ప.

* * *

8 వ తరగతి తెలుగుగ్రంథం

ఆర్యా, 1961 మార్చి 8 వ సాండర్సు పబ్లిక్ పరీక్షకు తెలుగు పుస్తకము నూతనముగా నిర్ణయింపబడినది. ఒకసారి నిర్ణయింపబడిన పుస్తకము రెండు సంవత్సరములు వరుసగా కంటిన్యూ చేయబడుటలోగడ ఆచారముగనున్నది. కాని యీ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ది. 28-2-61 గజెట్‌లో 8 వ తరగతికి 1960 సంవత్సరం తెలుగు పుస్తకమును నిర్ణయించినట్లు ప్రకటించియున్నారు. పదరు ప్రకటనలోగడ ఆచారమునకు విరుద్ధముగా నున్నందున అపోహలకు కారణమగుచున్నది.

కాబట్టి విద్యాశాఖాధికారులీ విషయము గమనించి యేసంవత్సరము తెలుగుపుస్తకము 1962 మార్చి 8 వ తరగతి ప్రభుత్వ పరీక్షకు నిర్ణయించినదీ పత్రికాముఖమున స్పష్టముగ ప్రకటించి ఉపాధ్యాయ లోకమందలి అపోహలను తొలగించి గలవరుటకు ప్రార్థన.

ఎం. బి. ఎస్. బి. పి. ఎస్. ఎస్. నారాయణమూర్తి (కపిలేశ్వరపురం).

* * *

మద్రాసు ప్రీయూనివర్సిటీ తెలుగు పరిజ్ఞాపత్రం

ఆర్యా, ఏప్రిల్ 10 తేదీన జరిగిన తెలుగుపరీక్షలో 6 వ ప్రశ్న వ్యాకరణ భాగంలో ఒక పొరపాటున్నది. అది 6 వ ప్రశ్నలో (బి) లో గణవిభజన చేయమని ఇచ్చిన పద్యము తిప్పుగనున్నది. దానివలన గణవిభజన సరిగా రాలేదు. పరీక్షా పత్రములో యున్న విధము. "కొలువునను విన్నవింపం బలుమేలుగల వవధారింపు పరిపాటి మెయిన్" కాని ఈపద్యములో "బలుకులు గల"కు బదులు "బలు మేలుగల" యున్నది. కావున ఈప్రశ్నకు జవాబువ్రాసిన ప్రతి విద్యార్థికి ఆప్రశ్నకై నియమించిన 6 మార్కులు కూడవలయునని అధికారులను కోరుచున్నాను.

(మద్రాసు) వై. రామకృష్ణ.

* * *

సమితులు-పశువైద్యులు

ఆర్యా, 9-4-61 ఆంధ్రపత్రిక దినపత్రికలో పై శీర్షిక క్రింద కీలం రాము మోహనరావుగారు వ్రాసిన లేఖాంశములు అక్షరాలా నిజము.

ప్రతి సంవత్సరమునకు కొన్ని పంబోతులు, గున్నపోతులు, పీనపంగులు సీమపోతుల్లి వగైరా రాష్ట్రమంతా చేయుటము, అంటువ్యాధులు రాకుండా టీకాలు వేయుటము ఇత్యాది" పనుల కొరకు నాలుగు సంవత్సరములు కాలేజీలో డాక్టరుగా కోర్సు చదివినవారిని పంచాయితీ సమితులలో వేసి, లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్లను కేసులు చేయుటకు అనగా చికిత్సకు మాత్రము నియమించుట చాల అనుచితము.

పశువైద్యులను సర్వీసు ప్రకారము హాస్పటల్సులలో వేయుట, లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్లను బ్లాకులలో, అనగా ప్రస్తుతపు పంచాయితీ సమితులలో వేయుట ముదావహము. తగినంతి మంది పశువైద్యులు రాగానే వారిని కూడ సర్వీసు ప్రకారము బ్లాకులలో వేయవచ్చును. ఈవిషయము ప్రభుత్వమువెంటనే పరిశీలించి పై మార్పులు చేయవలసినదిగ కోరుచున్నాను.

(విజయవాడ) కె. రాధాకృష్ణమూర్తి

* * *

బస్సు చార్జీల ముదరా

ఆర్యా, మద్రాసు రాష్ట్రంలోని సదరన్ రోడ్డువేసు మైలుకు 8 వ. పైసలు, బొంబాయిలో 8½ వ. పైసలు, తెలంగాణాలో మొదట ఆర్. టి. డి. వారు 8½ వ. పైసలు చొప్పునున్నూ, యిటీవల వరకు బస్సు యజమానులు 8 వ. పైసా చొప్పున తీసుకుని లాభాలు గడించియుండగా, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణావారు కనీసము 4 వ. పైసలు అయినా తగ్గించి ప్రయాణికుల నమ్మకమును పొందుట చాలా అవశ్యము. అలాగే లగేజి విషయములోకూడా కొంతవరకు ప్రతి టిక్కెట్టుమీద కొంత రాయితీ చూపించుట అవసరము—

ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు 1959 సంవత్సరం మోటారు ప్రయాణీకుల చట్టం చెల్లదని తీర్పు యిచ్చిన భవితిముగా ప్రయాణీకులవద్ద అధికముగా వసూలు చేసిన చార్జీ మొత్తము ప్రయాణీకుల సౌకర్యముకొరకు ప్రతి గ్రామంలో వసతులు కల్పించుట న్యాయమైయున్నది. అంతేగాని అలా వసూలుచేసిన డబ్బును ప్రయివేటు ఆపరేటర్లకు యిచ్చిన వక్కొక్కరికి చాలా పెద్ద మొత్తములు అన్యాయముగా, అవాలోచితముగా ప్రయాణీకులనుండి వసూలు చేసిన డబ్బు ఏ పద్ధతిలో ఇచ్చినట్లుగును. గనుక రోడ్డు రవాణాశాఖవారు అన్ని విషయములు బాగుగా యాలోచించి ప్రయాణీకులనుండి వసూలైన ఎక్కువ డబ్బు ప్రయాణీకులకు చెందులాగున చేయగలరని ఆశిస్తున్నాము.

అచ్చమ్మపేట: పసుమర్తి వెంకటేశ్వర్లు

జీవిత భీమాసంస్థ పునర్నిర్మాణసమస్య

అంచనాలసంఘంపై భీమావర్గాల విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 25: పొదుపు, నిర్వహణలో సమర్థత సాధించేందుకు జీవిత భీమాసంస్థ వ్యవస్థను పునర్నిర్మించడానికి అంచనాలసంఘం చేసిన సూచనలు లక్ష్యసిద్ధికి తోడ్పడవని భీమావర్గాలవారు భావిస్తున్నారు.

క్రొత్త భీమావ్యాపారం చేయగలగడానికి, క్లెయిముల చెల్లింపుకు, ప్రాంతీయ కార్యాలయాలు కొంతవరకు స్వేచ్ఛగానే వ్యవహరిస్తున్నాయి. గడువునిండిన క్లెయిములు రు 21 కోట్లు మరణాల తాలూకు క్లెయిములు రు 7 కోట్లు, 1959 లో పరిష్కారంచేశాయి. కొద్ది సందర్భాలలో మాత్రం సంస్థ ప్రధాన కార్యస్థానానికి నివేదించటం జరిగింది.

ప్రాంతీయ శాఖల మధ్య పోటీపెట్టాలన్న సూచన ఆమోదిస్తే, క్రొత్త కార్యాలయాలను ఇతర యూనిట్లు ప్రాంతాలలో నెలకొల్పటం జరుగవచ్చునని వీ

ఫ్రెంచి సేనానుల పలాయనం

ప్రభుత్వరికార్డులను నిప్పు

పారిస్ 2 ఏప్రిల్ 26: ఆల్జీరియాలో ఫ్రెంచిసైన్యం తిరుగుబాటుకు కారకులైన మాజీ సేనాధిపతులలో ముగ్గురు సైనికుల దుస్తులలో, ఎవరూ గుర్తుపట్టలేకుండా ఒక సైనిక లారీలో 'పారిపోయారని ప్రెంచి వార్తా సంస్థ ప్రకటించింది. వారున్నవి సేనాధిపతి ఆండ్రీ క్లాల్టర్ మామూలు షేరుస్థలంలో, కనీసం ముగ్గురిన్నా ఒక అరగంటముందుగానే ప్రభుత్వ డెలిగేషన్ భవనం నుంచి వెళ్లిపోయినట్లు, టెలివిజన్ ప్రకటన ఉద్యోగి ఒకరు వల్లడించారుతనలనుగు ఇప్పుడు ఎక్కడఉన్నది తెలియదు.

అనేకమంది, షేరుస్థలంలోనూ, సైనికదుస్తులూనువెళ్ళివసమయంలోనే, లారీలలో వెళ్ళిపోయినట్లు, ప్రభుత్వ రికార్డులను అధికారులు నిప్పుపెట్టి వెళ్ళిపోగా, ప్రభుత్వ డెలిగేషన్ భవనపు కిటికీనుంచి అగ్నిజ్వాలలు కనిపించినట్లు ఫ్రెంచి వార్తా సంస్థ ప్రకటించింది.

తిరుగుబాటు ప్రారంభమైనప్పుడు అరెస్టయిన ఫ్రెంచి డెలిగేట్ జనరల్, తదితర సివియన్ సివిల్ ఉద్యోగులు అనేకులు విడుదలైనారు.

ఫ్రెంచి సేనానులపై అరెస్టు వారంటు

పారిస్. ఏప్రిల్ 26: ఆల్జీరియా తిరుగుబాటు నడిపిన జనరల్ చాలే, జనరల్ సలాన్, జనరల్ జెల్లర్, జనరల్ జోహాడ్, జనరల్ పాల్ గార్టీ, మరో ముగ్గురు అధికారులను అరెస్టు చెయవలసిందిగా పారిస్ మేజిస్ట్రేట్ వారంటు జరిచేశారు.

ఒరిస్సా ఎన్నికలు

భువనేశ్వర్, ఏప్రిల్ 26: ఒరిస్సాలో ఎన్నికలు జూన్ 20 వ తేదీనాటికి పూర్తి కావాలని ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం గవర్నరు నేడు అధికార ప్రకటన చేశారు. ఎన్నికల కార్యక్రమం వివరాలు ఇవి:— నామినేషనులకు తుది రోజు మే 5. పరిశీలన మే 9 ఉపసంహరణలు మే 12. పోలింగ్ జూన్ 2 నుంచి 8 వరకు.

'దురాక్రమణ తిప్పికొట్టగల బలం భారతసేన కున్నది'

మన సామర్థ్యాన్ని మనగ్గే శంకించడం

చైనాకు అలుసని రక్షణమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: "తమకున్న ఆయుధ సామగ్రినిబట్టి, కీలకస్థానాలలో మోహరించిఉన్న తీరునుబట్టి సప్లయిల సౌకర్యాలను బట్టి, భారతసైన్యం ఎటువంటి విదేశీదురాక్రమణలనైనా ఎదుర్కొని తిప్పికొట్టగల స్థితిలో ఉన్నది. రక్షణ వ్యవహారంలో ప్రధానమైన బాధ్యతలను నిర్వహించగల తాహతు ముసుపటికన్నా ఇప్పు డెక్కువ ఉన్నది" అని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇవాళ రాజ్యసభలో స్పష్టంచేశారు.

భారతదేశంపై దండయాత్ర సల్లేరు మీద నడకకాదు; సాయుధ సేనలేగాక, దేశభక్తి ప్రపూరితులైన ప్రజలు కూడా ఎదిరించి నిలుస్తారు అన్న సదభిప్రాయం చైనాకు కలిగిఉండగా, మన రక్షణ సామర్థ్యాన్ని మన తాహతును మనమే శంకించుకుంటూ, చైనా కేర్పడిన ఈ సదభిప్రాయం చెడగొట్టడం తిగిని పని కాదని శ్రీ మీనన్ హెచ్చరించారు.

కేటాయింపుల బిల్లుపై చర్చ జరుగుతూ వుండగా శ్రీ మీనన్ కలుగజేసుకుని, వున్న పదుపాయాలతో గత కొద్ది సంవత్సరాలలో భారతసేన ఆయుధ సామగ్రి సమకూర్చుకొనడంలోనూ, తదితర ఏమయాలలోనూ బాగా అభివృద్ధి సాధించిందని, శత్రు దురాక్రమణ ఎదుర్కొగలదని హామీ ఇవ్వడానికి కారణమిదేనని అన్నారు.

మనకున్న పాకర్యాలతోగాని లోకజ్ఞానంతోగాని, హిమాలయ శిఖరాలకు అధిక సంఖ్యాకులైన సేనలను పంపించటం సాధ్యం పయ్యేదికాదు. అక్కడ వారికి చోటుగాని, అవసరంగాని లేదు. కాని నిపుణుల సలహాలతో, అ ప్రాంతాలలో సురక్షితంగా కాపలావుంచటం జరిగిందని వారు చెప్పారు. ఈ విషయంలో ఆపద కే విధమైన అవకాశం యివ్వటంలేదని, వున్న సౌకర్యాలు పెరగడంతో, అవసరమైనంతవరకు, ఆ ప్రాంతాలలో మరింత భద్రత ఏర్పాటు చేయగలమని శ్రీ మీనన్ వెల్లడిచేశారు.

భారతసేన విషయంలో పార్లమెంటు సభ్యులు తదితరులు వెలిబుచ్చిన సందేహాలపై వారు విచారం ప్రకటిస్తూ, భారతదేశానికి, సైనిక బలమే గాక, ప్రజల దేశభక్తి, పగవు నిలుపుకునే పవిత్రభావం అండగా నిలచి తమను దూరంగా తరిమికొట్టగలదని సైనికుల మనస్సులో దృఢంగా నాటుకున్న విశ్వాసాన్ని ఇటువంటి కుళ్ళింకలలో పడలించటం శోచనీయమని శ్రీ మీనన్ వ్యక్తం చేశారు.

ఆయుధాల విషయంలో, వివరాలు తెలియజెయకపోయినా, భారతి సేనలు తమ వ్యవహారాలకు తగు ఆ యుధ సామగ్రి కలిగివున్నాయని వారు తెలిపారు. ఆడీగాక, రాష్ట్రపరిశోధనా సంస్థలు, రక్షణశాఖ స్వంత సంస్థలు చేస్తున్న కృషివల్ల, సదా ఘోభివృద్ధి కనపడుతూనే వున్నదని వారుచెప్పారు.

మామూలు ఆయుధాల విషయంలో రాడార్ రక్షణసాధనాల విషయంలో సముచిత కృషి జరుపబడుతున్నదని శ్రీ మీనన్ వెల్లడి చేశారు. వైమానిక రక్షణశాఖనుకూడా బలపరుస్తున్నామని భారతిసేన తగు బందోబస్తులోనున్నదని, ఆక్రమణ చేయగోరే పదాతి సైన్యాలకు అండగా ఏ విదేశీ వైమానికదళాలు వస్తుతు నీయజాలవని వారు ప్రస్ఫుటం చేశారు.

వచ్చే ఎన్నికలకు లక్షమంది యువజనుల సమీకరణ

ఆంధ్ర యువజన కాంగ్రెస్ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 26: యువజన కాంగ్రెసు జాతీయ సమితి సభ్యులు నిన్న సాయంకాలం సమావేశమై వచ్చే ఎన్నికలలో యువజన కాంగ్రెసు పాత్రను గురించి చర్చించారు. శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

యువజన కాంగ్రెసు జన్మదినమైన ఆగస్టు 9 వ తేదీన కాంగ్రెసు సిద్ధాంతాలు, విధానాల ప్రచారానికి జోరు వ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించాలని తీర్మానించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసుకు మద్దతుగా ప్రచారము చేసేందుకు, ప్రజా ఉద్యమాన్ని నడిపించేందుకు లక్షమంది యువకులను సమీకరించాలని కూడా నిర్ణయించారు.

ప్రజాస్వామ్యంలోని వివిధ విషయాలలో ప్రజలకు నచ్చచెప్పేందుకు, ఓటింగ్ లో శిక్షణ జరిపేందుకు ఆగస్టు 9 న 'సమానా ఎన్నిక' జరపాలని తీర్మానించారు.

ఓటర్ల జాబితాలను ఇళ్ళవారీగా తనిఖీ చేయాలని, కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన ఫలితాలను గురించిన సాహిత్యాన్ని బహుళముగా ప్రచురించాలని నిశ్చయించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ ప్రజలవద్దకు యువకులు ధైర్యముతోను, ఆత్మవిశ్వాసముతోను వెళ్ళి కాంగ్రెసు కార్యక్రమాలను వివరించాలని, చేయదలచుకున్న పని మనస్ఫూర్తిగా చేయాలని అన్నారు.

అఖిలభారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లాంలాల్ పరీఖ్, కార్యదర్శులు శ్రీ పురాణ్ సింగ్ ఆజాద్, శ్రీ కె. వి. రెడ్డి, పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఫెహర్ చంద్ అహూజా, కేరళ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జార్జి, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ రాధాకృష్ణరెడ్డి, శ్రీ పుచ్చపాటి రామరెడ్డి, శ్రీ రాధాకృష్ణరావు, జె. వి. నరసింగరావు ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

పోలియో నిరోధక టీకాల ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 26: ఆంధ్రప్రదేశ్ లో పోలియో వ్యాపించిన ప్రాంతాలలో మే 10 వ తేదీనుండి పోలియో వ్యాధి నిరోధక టీకాల ఉద్యమమును ప్రారంభిస్తారు.

మూడో సంచి అందిన లక్షమోతాదుల పోలియో టీకాలమందును ఈవ్యాధి వ్యాపించిన కృష్ణా, గుంటూరు జిల్లాలకు రవాణా చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కొంతమందును కొద్దిగా పోలియో కేసులు వున్నట్లు తెలిసిన ఖమ్మం, మధిర, నెల్లూరు, పశ్చిమ గోదావరిజిల్లాలకు కూడా పంపి 15 వేల మోతాదుల మందును హైదరాబాద్ నగరంలో నిల్వవుంచుతారని ఆ ఉద్యోగి తెలియజేశారు.

సెప్టెంబరు నుండి ఏప్రిల్ మధ్య వరకు 580 మంది పిల్లలకు పోలియో వ్యాధి సోకింది. 28నరుగు చనిపోయారు. రష్యా సరఫరా చేసిన మందుతో 50 వేల మంది పిల్లలకు వ్యాధి సోకకుండా చేయవచ్చును.

పశ్చిమగోదావరి సాంద్ర వ్యవసాయం

సహకార బ్యాంకులకు ప్రభుత్వం హామీ

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 26: పశ్చిమ గోదావరిజిల్లాలో సాంద్ర వ్యవసాయ కృషి పథకము క్రింద రిజర్వుబ్యాంకు సూచన ననుసరించి ప్రభుత్వము ఏలూరు మచిలీపట్నం లో అపెక్స్ సొసైటీ సెంట్రల్ బ్యాంకులకు తాత్కాలిక నిధుల విషయంలో అవసరమైన హామీ ఇచ్చింది.

పోర్టు సంస్థ సమాకారంతో ఈ వ్యవసాయ పథకమును ప్రయోగాత్మకముగా పశ్చిమగోదావరి జిల్లాలో అమలు జరుపుతున్నారు.

కొత్తజీతాల స్కేళ్లు

1959 దరిమిలా తీసివేసినవారికి వర్తిస్తాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: 1959 జూలై 1 నాటికి కేంద్ర ప్రభుత్వము క్రింద ఉద్యోగములో వుండి, ఆ దరిమిలా తీసివేసినప్పటికీ, అటువంటి వారందరు మరల వారిని ఉద్యోగములోకి తీసుకున్నా తీసుకొనకపోయినా బకాయిలతో సహా పరిష్కృత వేతన నిబంధన ప్రయోజనం లభిస్తుందని నేడు లోక్ సభలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ చెప్పారు.

ఆహార సమస్య పరిష్కారానికి సహకార సేద్యమే మార్గం

విరివిగా ప్రజల్లో ప్రచారం ముఖ్యమని

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మణ్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 26: "సహకార సేద్య విధానమును ప్రజలలో బాగా ప్రబోధించాలని, మన ఆహారసమస్యను పరిష్కరించడానికి దీనికి మించిన మార్గములేదని" నేడు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రతినిధుల సమావేశములో మాట్లాడుతూ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ యువజనులకు సలహాఇచ్చారు.

సహకారసేద్యము కమ్యూనిస్టు సిద్ధాంతముగాదని, కమ్యూనిస్టేతర దేశములలో కూడా దానిని అమలు పరుస్తున్నారని, మనదేశానికి అనుగుణముగా సామ్యవాద వ్యవస్థా నిర్మాణమునకు ఇది దోహదము చేస్తుందని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రణాళికలను యువకులు పూర్తిగ అవగతము చేసుకోవాలని అది చేయకుండా ప్రభుత్వము సాధిస్తున్న ఫలితాలను, కృషిని ప్రజలకు తెలియజేయటం సాధ్యముగాదని చెప్పారు.

దేశములో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని వివరిస్తూ ఒక్క వ్యవసాయంద్వారానే సర్వతోముఖాభివృద్ధిని సాధించలేమనీ లఘుపరిశ్రమలు, భారీపరిశ్రమల స్థాపనలో ప్రజలు ముందుకు రావలసి వున్నదనీ అన్నారు.

యువజన కాంగ్రెసువారు పట్టుదలతోను, దీక్షతోను కృషి చేయాలని అప్పుడే దేశము అభ్యుదయమును సాధించగలదని చెప్పారు.

శ్రీయుతులు జి. వి. నరసింగరావు, ఆ. భా. యువజన కాంగ్రెసు కార్యదర్శి పురాణ్ సింగ్ ఆజాద్ కూడా మాట్లాడారు. శ్రీ రాధాకృష్ణరెడ్డి వందనము లర్పించారు.

కాంగో కటాంగా అధ్యక్షుల తగాదా

కాంగో ప్రజల్ని సమితికి అమ్మివేశాడని కసవూబుపై శ్రీ షోంబే తీవ్రఆరోపణ

నాయకుల సమావేశంనుంచి నిష్క్రమణ:

బాక్విల్లాట్విల్లి (కాంగో), ఏప్రిల్ 25: కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబే నిన్న జరిగిన కాంగోనాయకుల సమావేశంనుంచి 'వాకౌట్' చేసినట్లు తెలియవచ్చింది.

కాంగో ప్రజలను ప్రెసిడెంట్ కసవుబూ సమితికి అమ్మివేస్తున్నందుకు శ్రీ షోంబే తమ నిరసన తెలియబరిచారు. కాంగో రాజకీయ పక్షాలు రహస్యంగా జరిపిన ఈ సమావేశంలో ఆయనఉపన్యసించారు.

ఇటీవల సమితికి శ్రీకసవుబూకుముఖ్య జరిగిన ఒప్పందాన్ని ప్రకటిస్తేనేగాని, యికముందు చర్చలకుగాని, పరస్పర సహాయానికి తాను సిద్ధపడేదిలేదని శ్రీ షోంబే స్పష్టం చేశారు. ఆ ఒప్పందము "కాంగోలోని ప్రజలనందర్నీ అణచివేసేదిగా" వుందని శ్రీ షోంబే వర్ణించారు.

కసవుబూ, శ్రీ షోంబేల మధ్య రాజీ ప్రయత్నం పూర్తిగా భగ్నమైనట్లు తెలుస్తోంది. శ్రీ షోంబే 'వాకౌట్' తాత్కాలికమైనప్పటికీ దానివల్ల క్రిందటి నెల టనానారివ్ సమావేశములో కుదిరిన సామరస్యంపై దీని ప్రభావము వుండగలదని తెలుస్తోంది.

కసవుబూ ప్రభుత్వానికి ఆర్థిక సహాయము చేసామనే సమితి వాగ్దానాలను శ్రీ షోంబే తీవ్రంగా నిరసించారు. "సమితికి అన్ని ఆర్థిక ఇబ్బందులుండగా ఈ విధంగా వాగ్దానం చేయడమెందుకో నాకు ఆశ్చర్యంగా వుంది" అని శ్రీ షోంబే పరిహాసం చేశారు. లియోపాల్డ్‌విల్లే ప్రభుత్వం పిరికితనంవల్ల "అవలయిన జాతీయవాదులకు హృదయ దౌర్బల్యం కలుగుతోంది" అన్నారు.

కాక్విలావాట్విల్లే సమావేశంలో తాను పాల్గొనడానికి శ్రీ షోంబేమూడు షరతులు పెట్టారు.

అవి:—

(1) ప్రెసిడెంట్ కసవుబూ అధికారంలోలేని విదేశీ సలహాదారులందర్నీ ఉపసంహరించాలని ప్రకటిస్తూ, కసవుబూ-సమితిముఖ్య నిర్వహించిన ఒప్పందాన్ని "చేవరతుగా ప్రకటించాలి."

(2) ఈ నెల ప్రారంభంలో కబాటాలోని ఉత్తర కటాంగా పట్టణంలో సమితి ఇథియోపియన్ సేనలు కటాంగా దళాలపైచేసిన 'దాడి'కి నిరసన తెలియజెయ్యాలి.

(3) టనానారివ్ సమావేశంలో పాల్గొన్న న్యాయాధికారులే కాక్విలావాట్విల్లే సమావేశంలో పాల్గొనాలి.

శ్రీ షోంబే తమ ప్రసంగం ముగించి కూర్చోగానే, లియోపాల్డువిల్ల ప్రధానమంత్రి శ్రీజోసెఫ్ ఇలియో, తదితరులు చేసిన ఉపన్యాసాల్లో శ్రీ షోంబే పరతులకు ఏ విధమయిన సమాధానమూ లేదు. సమావేశాన్ని సరిగా నడిపించలేకపోయారని కసవుబుపై శ్రీ షోంబే ఆరోపించారని కటాంగా ప్రతినిధి వొకరు అన్నారు.

తెలంగాణా సహకార బ్యాంకులకు గ్రాంట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తెలంగాణాలోని సది సహకార బ్యాంకులకు తమ పాత బకాయిల నిధికి చేర్చుకొని బడ్జెటులోటును పూడ్చుకొనుటకు గాను రు 9 లక్షలవరకు గ్రాంటుగా ఏర్పాటు చేశారు.

ఇదే విధముగా ప్రభుత్వము కడప సహకార సెంట్రల్ బ్యాంకుకు రు 3 లక్షల 25 వేలు మంజూరు చేశారు.

ప్రభుత్వంపై దావాకు బస్టర్ రాజాసంకల్పం

భోపాల్, ఏప్రిల్ 26: బస్టర్ సింహాసనము నుంచి రాష్ట్రపతి తనను తొలగించినందుకుగాను న్యాయస్థానానికి వెళ్ళే అవకాశం ఉన్నదీ లేనిదీ తెలుసుకోటానికి బస్టర్ మాజీ పాలకుడు శ్రీ ప్రవీణ్ చంద్రభంజ్ దేవ్, ప్రముఖ నాయకవాదులను సంప్రదించనున్నారని శ్రీ భంజ్ దేవ్ న్యాయసలహాదారు, మధ్యప్రదేశ్ స్వతంత్రపార్టీ నాయకుడు అయిన శ్రీ రామేశ్వర్ అగ్నిభోజ్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ సంప్రదింపులకోసం తాను, శ్రీ భంజ్ దేవ్ నేటిరాత్రికి జబల్‌పూర్‌కు బయలు దేరవలసి ఉన్నదని ఆయన చెప్పారు. ఈ మాజీ పాలకుని భవిష్యదాలోచనలు జబల్‌పూర్‌లో నిర్ణయింపబడతాయన్నారు. తిరిగి బస్టర్‌కు వెళ్ళేముందు శ్రీ భంజ్ దేవ్, ఒక పర్యాయం ఢిల్లీకి వెళ్లి శ్రీ నెహ్రూను కలుసుకొనగోరవచ్చునని శ్రీ అగ్నిభోజ్ తెలిపారు.

సింహళంలో సైనికబలాల సమీకరణ

'చార్మినార్ గూండా' ఖాజా అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 26: మహమ్మద్ ఖాజా అనే "చార్మినార్ గూండా"ను పోలీసులు అరెస్టుచేసి క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 110 వ సెక్షన్ క్రింద హైదరాబాదు(పశ్చిమం) మాజిస్ట్రేటు ముందు హాజరుపర్చారు.

ఇతను కొంతమందిని చంపుతానని బెదిరించుటయేగాక, కత్తిని గూండా రుళిపించినట్లు ఫిర్యాదురాగా పోలీసులు ఈ గూండాను పట్టుకున్నారు.

ఖాజా వయస్సు 24 సంవత్సరాలు. ఆయుధ్య కత్తితో ఒకరిని పొడిచినందుకు ఇతనికి జైలుశిక్ష పడింది. శిక్ష అనుభవించి ఈ నడుమనే బయటపడవచ్చాడు.

పోలీసుల కథ ప్రకారం ఖాజా ఎప్పుడూ కత్తిపుచ్చుకొని తిరుగుతూ వుంటాడు. ఏమాత్రము పేచీ వచ్చినా దానిని బయటకు తీస్తూ వుంటాడు. ఒకప్పుడు మాజిస్ట్రేటు మీద కోపము వచ్చి కుర్చీని ఆయనమీదకు విసిరాడు. బలవంతముగా డబ్బు గుంజి, పరువు తీస్తానని డబ్బు రాబట్టి, ఖాజా జీవిస్తూ వుంటాడు.

ఖాజాను మాజిస్ట్రేటు జుడిషియల్ నిర్బంధంలో పెట్టారు.

పి. ఎస్. ఆర్. అప్పారావుకు డాక్టరు డిగ్రీ

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలుగు నాటకము పుట్టుక, పురోభివృద్ధిగూర్చి విమర్శనా వ్యాసము వ్రాసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం శ్రీ పి ఎస్. ఆర్. అప్పారావుకు పి. హెచ్. డి. డిగ్రీ ఇవ్వదలచింది.

తెలుగుపండితుల పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, 25: తెలుగుపండితుల ట్రయినింగ్ పరీక్షలు లోగడ ప్రకటించినట్లు 1961 మే 26,27 తేదీలలోగాక మే 24,25 తేదీలలో జరుగుతాయని ప్రభుత్వమువారు ప్రకటించారు.

'చార్మినార్ గూండా' ఖాజా అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 26: మహమ్మద్ ఖాజా అనే "చార్మినార్ గూండా"ను పోలీసులు అరెస్టుచేసి క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 110 వ సెక్షన్ క్రింద హైదరాబాదు(పశ్చిమం) మాజిస్ట్రేటు ముందు హాజరుపర్చారు.

ఇతను కొంతమందిని చంపుతానని బెదిరించుటయేగాక, కత్తిని గూండా రుళిపించినట్లు ఫిర్యాదురాగా పోలీసులు ఈ గూండాను పట్టుకున్నారు.

ఖాజా వయస్సు 24 సంవత్సరాలు. ఆయుధ్య కత్తితో ఒకరిని పొడిచినందుకు ఇతనికి జైలుశిక్ష పడింది. శిక్ష అనుభవించి ఈ నడుమనే బయటపడవచ్చాడు.

పోలీసుల కథ ప్రకారం ఖాజా ఎప్పుడూ కత్తిపుచ్చుకొని తిరుగుతూ వుంటాడు. ఏమాత్రము పేచీ వచ్చినా దానిని బయటకు తీస్తూ వుంటాడు. ఒకప్పుడు మాజిస్ట్రేటు మీద కోపము వచ్చి కుర్చీని ఆయనమీదకు విసిరాడు. బలవంతముగా డబ్బు గుంజి, పరువు తీస్తానని డబ్బు రాబట్టి, ఖాజా జీవిస్తూ వుంటాడు.

ఖాజాను మాజిస్ట్రేటు జుడిషియల్ నిర్బంధంలో పెట్టారు.

ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రహస్యంగా కుట్ర జరుగుతున్నదని ప్రధానమంత్రి వెల్లడి

కొలంబో, ఏప్రిల్ 26: విధినిర్వహణకు వెంటనే సమాయత్తమై ఉండవలసిందిగా సింహళప్రభుత్వం సైనిక, వైమానిక, నౌకాదళాల మూలబలాలకు, హోంగార్డులకు, వలంటీర్లదళాలకు నేడు ఉత్తర్వులు జారీచేసింది.

ఇలా మొత్తం తొమ్మిదిదళాలకు ఉత్తర్వులు వెళ్లాయి.

శ్రీ లంక ప్రధాని శ్రీమతి సిరిమావో నేటి ఉదయం రేడియో ప్రసారం ద్వారా జేశానికిచ్చిన సందేశంలో ఇలా చెప్పారు:

"చట్టరీత్యా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఫెడరల్ పార్టీతోడుగా యితర వివిధ సంస్థలు రహస్యముగా పన్నాగాలు పన్నుతున్నాయి. నిన్న ఉదయం జరిగిన ఎస్టేటు కార్మికుల సమ్మె వీటిలో ఒకటి.

"దేశానికి ఆర్థికంగా గొప్ప చెడుపు చేయడానికి కొందరు బ్యాంకు గుమాస్తాల సమ్మెను ఉపయోగిస్తున్నారు. దేశభక్తిగల శ్రీలంక ప్రజలంతా ప్రభుత్వానికి పూర్తి మద్దతు నివ్వాలని కోరుతున్నాను.

"దౌర్జన్య దోపిడీలు, ఇండ్లను తగులబెట్టడాలు జరిపేవాళ్ళకు మరణదండన విధించబడుతుందని, వంతెనలు పడగొట్టడము, రోడ్లకు ఆటంకాలు కల్పించడము, బస్సులు - రైళ్లు మొదలైనవాటిని నష్టపరచడంలాంటి నేరాలకు యితర శిక్షలను ప్రభుత్వం గతరాత్రి ప్రకటించింది. మొత్తం శ్రీలంక అంతటా ఈ ప్రకటన అమలు జరుపబడుతుంది.

"ఫెడరల్ పార్టీ ప్రారంభించిన ఉద్యమాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ సంస్థలు ప్రాత్సహించాయనడం నిస్సందేహమైన విషయం. చట్టబద్ధంగా ఏర్పడిన శ్రీలంక ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఈ సంస్థలు రహస్యంగా పన్నాగం పన్నుతున్నవి.

"ఏప్రిల్ 4 వ తేదీనుండి బ్యాంకు గుమాస్తాల సమ్మె సాగుతున్నది. దేశంలో ఆర్థిక సంబంధమైన కార్యకలాపాలు నిలిచిపోయేట్టు చేసేందుకు బ్యాంకు గుమాస్తాల సమ్మెను కొన్ని కార్మిక సంస్థల అధికారులు ఉపయోగించుకుంటున్నారు.

ఎస్టేటులో పనిచేసే తమిళ కార్మికుల సంఘం ఫెడరల్ పార్టీ ఉద్యమంలో చేరింది. ప్రస్తుతము నిర్బంధంలోవున్న ఫెడరల్ పార్టీ నాయకులను విడుదల చేసి, భాషావిషయంలో తమ కోర్కెలను తీర్చకపోతే సమ్మె చేస్తామని ఎస్టేటు తమిళ కార్మికులు బెదిరించారు. ఈ బెదిరింపుకు దేశం లొంగజాలదు. ఈ రకమైన బెదిరింపులకు దేశము అపరాధమిచ్చుకోజాలదు. ప్రభుత్వము తన అధికారాన్ని కోల్పోడానికి అనుమతించదు.

తూర్పు, ఉత్తర రాష్ట్రాల్లోని ఫెడరల్ పార్టీ అభిమానులు, తోటల్లో పనిచేసే తమిళ కార్మికులు, యింకా వాళ్లను బలపరచేవారు- ప్రభుత్వం వత్తిడికి లొంగకపోతే ఆర్థిక వ్యవస్థను నిర్జీవంగా చేసివేస్తామనే బెదిరింపుతో ప్రభుత్వాన్ని తమ అభీష్టాన కనుగుణంగా లొంగర్చుకోవాలని చూస్తున్నారు. దీనిని ప్రభుత్వం అనుమతించదు.

ప్రజలు మత, రాజకీయ విభేదాలను వదలి, శాంతిభద్రతలకు ప్రమాదకరమైన సవాలును సమైక్యంగా ఎదుర్కొనేందుకు నిలబడాలని కోరుతున్నాను.

"మీరు అమితక్షణాన్ని భరించవలసి రావచ్చు. మీకు చాలావరకు అసౌకర్యం కలుగవచ్చు.

కాశ్మీర్ రాజా హరిసింగ్ మృతి

బొంబాయి, ఏప్రిల్ 16: జమ్మూ కాశ్మీర్ సంస్థానం మాజీ మహారాజు హరిసింగ్ జీ ఈదయం ఇక్కడ ఆయన ప్రాసాదంలో చనిపోయాడు.

ఆయన వయస్సు 65 సంవత్సరాలు రాజరికాన్ని, యువరాజుకు ఒప్పగించి కాశ్మీర్ సంస్థానాన్ని వదలిన తరువాత 1948 నుంచీ ఆయన ఇక్కడే ఉంటున్నారు.

ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్న యువరాజు కరణ్ సింగ్‌కు తండ్రి మరణవార్త తెలియపర్చడమైంది. మహారాణి ఇప్పుడు కాశ్మీర్ లోనే ఉంది.

బీహార్ శాసనసభ ఉపఎన్నిక

మాజీ ముఖ్యమంత్రి కుమారుని ఘన విజయం

మంగయర్, (బీహార్), ఏప్రిల్ 25 బీహార్ మాజీ ముఖ్యమంత్రి, శ్రీ ఎస్. కె. సిన్హా పుత్రుడు, శ్రీ శివశంకర్ సిన్హా (కాంగ్రెసు) నేడు మేక్‌పుర నియోజక వర్గంనుండి బీహార్ శాసనసభకు ఎన్నికైనట్లు ప్రకటించారు. మొత్తం పడిన 58,3655 వోట్లలోనూ చెల్లనివి 1782 వోట్లు. శ్రీ శివశంకర్ సిన్హా (కాంగ్రెసు)కు 35,013, శ్రీ రామేశ్వర్ యాదవ్ (పి. ఎస్. పి.) కు 3,681. శ్రీ భోలామహతో (కమ్యూనిస్టు)కు 18,142, శ్రీ గోవింద్ ప్రసాద్ గుప్తా (సోషలిస్టు)కు 1529 వోట్లు వచ్చాయి.

శ్రీయుతులు రామేశ్వర్ యాదవ్, గోవిందప్రసాద్ గుప్తాలకు ధరావతు దక్కలేదు. బీహార్ ముఖ్యమంత్రి డా శ్రీ కృష్ణ సిన్హా మరణంవల్ల ఏర్పడ్డ ఖాళీని పూరించటానికి ఈ ఉపఎన్నిక జరుపబడింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: లండన్‌లో భారత హైకమీషనరుగా శ్రీ ఆర్. కె. నెహ్రూను నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అమెరికాలో రాయబారిగా నియమింపబడనున్నది.

భారతసేనలో పదాతి బలానికి రాకెట్‌లు

బ్రిటిష్ సంస్థలతో బేరం

సరిహద్దుల కీలకస్థావరాలలో బాగా ఉపయోగపడగల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: భారతసైన్యానికి ఇంకా విమానదళాన్ని సమకూర్చడంకంటే, భూమిమీదనుండి ప్రయోగించే చోదితాస్త్రాలను సమకూర్చే సదవకాశాలున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ చోదితాస్త్రాలను ఖరీదు చేయడం, కీలక ప్రదేశాల్లో వీటిని నెలకొల్పే విషయాలపై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసివుంది.

విమానాలనుండి ప్రయోగించే చోదితాస్త్రాల ఖరీదు చేయటాన్ని విరమించుకున్నట్లు తెలుస్తున్నది.

సాయుధ దళాలశాఖ పతిడి చేస్తున్నట్లు చోదితాస్త్రాలను భారత రక్షణ వ్యవస్థకు సమకూర్చేట్లు అయితే—అవి భూమిమీద నుండి ప్రయోగించేవిగా వుంటవి.

ఇంగ్లండ్‌లో "బ్లాక్ హౌండ్" అనబడే ఒకరకము చోదితాస్త్రాలు ఉత్పత్తి అవుతున్నవి. వీటిని తీరప్రాంత రక్షణకు ఇంగ్లండ్ లో ఉపయోగిస్తున్నారు. ఈ మిసైల్లు అక్రమదాడి జరిపే విమానాలను హతమార్చ గలగడంలో శక్తి వంతమైనవి. 2500 మైళ్ల పొడవునగల భారత-టిబెట్ సరిహద్దు ప్రాంతాలను పటిష్ఠం చేసేందుకు కీలక సరిహద్దు ప్రాంతాల్లో వీటిని ఉపయోగించాలంటే యివి సంచార శకటాలపై అమర్చబడినవిగా వుండాలి.

చోదితాస్త్రాలను ప్రయోగించేందుకు ఉపయోగించే ఎలెక్ట్రానిక్ పరికరాలను మనదేశంలో ఉత్పత్తి చేయవచ్చు. వివిధ రకాల ఎలెక్ట్రానిక్ సామగ్రిని భారత్ ఉత్పత్తిచేస్తున్నది. మనకు చోదితాస్త్రాల కయ్యే ఖర్చును తగ్గించవచ్చు.

చోదితాస్త్రాలను ఉత్పత్తి చేసే బ్రిటిష్ సంస్థలు భారత ప్రభుత్వంతో సంప్రతించినట్లు తెలుస్తున్నది.

ఈ మిసైల్లను ఉపయోగించడంలో భారతీయులకు శిక్షణ యిచ్చే విషయానికి సంబంధించిన వివరాలను భారత ప్రభుత్వం తెలుసుకున్నది. సాంకేతికపుల ఇంగ్లండ్‌లో శిక్షణపొందుతారు. కాని శిక్షణ నివ్వవలసిందిగా భారత ప్రభుత్వం యింతవరకు విజ్ఞప్తి చెయలేదు.

వాతావరణం

మద్రాసు, ఏప్రిల్ 26: నిజామాబాద్ లో ఇవాళ ద

కావలెను

ఆంధ్రప్రదేశ్‌కుందంతటా మోటారు ఇన్సురెన్సు వ్యాపారము సంపాదించుటకు ప్రతినిధులు కావలెను. లాభసాటి షరతులు పైనియమింపబడగలరు. వెంటనే కాపీకు సెంబరు 1038, C/O ఆంధ్ర పత్రిక, మద్రాసు-1కు వ్రాయవలెను.

రొజావువ్వ లేహ్యము

అతిసారం, గర్భవాతం, మలబద్ధకం, హరించి కళ్ళకాగా విరోవనము తీర్చక త్రిపి కలిగించును. 15 తుః డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కాటలాగు, కాలెండరు ఉచితం. పి. శి. వి. అందుకో, ఆయుర్వేద సమాజం, పెరిగిపల్లి, కెలూరు

పాక్ సరిహద్దు బాంబు ప్రేలుళ్లు

రావల్ పిండి, ఏప్రిల్ 24: పుషు భాషా ప్రాంతమైన పాకిస్తాన్ పశ్చిమ ప్రాంతంలో (వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో) బాంబు ప్రమాదాలు, చేతి బాంబుల ప్రయోగాలు అధికం అవుతున్నట్లు పాకిస్తాన్ పత్రికలు ప్రకటిస్తున్నాయి.

జరిగిన 15 రోజులలోను ఈ ప్రాంతంలో ప్రేలుళ్లు జరిగినట్లు ఈ వార్తల వలన తెలుస్తున్నది.



ఢిల్లీ ఆంధ్రపాఠశాల నూతన భవననిధి

దేవి-అంబ నాట్యప్రదర్శనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన కరోల్ బాగ్ లోనున్న ప్రాథమిక పాఠశాల భవననిధి నిమిత్తమై కుమారి దేవి, కుమారి అంబ ఇక్కడ ఇటీవల నాట్యం ప్రదర్శనం చేశారు. సర్వోహాన్స్‌లో జరిగిన ఈ నాట్యప్రదర్శనకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షం వహించి వారిని దీవించారు.

ఈ సోదరీమణులు బొంబాయిలోని వాడకీ లాబోరేటరీస్ జనరల్ సేల్సు మేనేజరు శ్రీ రామలింగస్వామి గారి కుమార్తెలు.

కలహ కారణాలు తొలగించాలి

అస్సాం జబల్‌పూర్‌లపై శ్రీమతి ఇందిర సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 24: అస్సాం, జబల్‌పూర్, కలహాలకు కారణం రాజకీయమైనదని, మత సంబంధం కాదని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ నిర్మాణ కార్యక్రమాల సమీక్షలో అన్నారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి అని హెచ్చరించారు. ఈ కల్లోలాలకు కారణం ఆపలం ఏదయినా, దాన్ని అర్థం చేసుకుని, తొలగించాలని కోరారు.

పశిబిడ్డలు గ్లాక్సోవల్ల బాగా పెరుగుదురు

గ్లాక్సో, చనుపాలులేని పశిబిడ్డలకు సంపూర్ణ పాల-ఆహారము అది శుద్ధమైనది, సులభంగా జీర్ణమగునది మరియు బలంగాను ఆరోగ్యవంతంగాను పెరుగుటకు కావలసిన కావలసినట్టి విటమిన్ డి, అధికంగా కలిగియున్నది.

గ్లాక్సో టిన్ పూర్తి కప్పు ఉచిత ప్రతికోసం, 50 న.పై. రసాలా పిల్లలను (రసాలా బిడ్డల నిమిత్తం) గ్లాక్సో, వర్క్స్ రోడ్, మద్రాస్-2. ఈ చిరునామాకు వ్రాయండి.

Glaxo

పాలిస్తున్నప్పుడు కేక పిదప మూడు మూడు నెలలు, లేక పాలు పూర్తిగా విడిచిన పిదప కేక పోక పాలు పూర్తిగా విడిచిన పిదప అందరికీ, పాలతో పాటు హార్లిక్స్ రాత్రిపు ఆహారము కావలెను.

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూఢిల్లీ . నాగపూర్ . విజయవాడ . శ్రీనగర్

పొగాకు రైతులకు ఆర్థిక సహాయం

ఎకరాకు 200 చొప్పున ఇవ్వవచ్చునని అధికారుల సూచన: రైతుల ఆమోదం

అప్పు వసూలుపద్ధతిపై మాత్రం అభిప్రాయభేదం

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, ఏప్రిల్ 26: రిజర్వ్ బ్యాంకులో వ్యవసాయపు అప్పుల ప్రధానాధికారి శ్రీ కె. సి. రాయన్, రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం నాయుడు, కేంద్ర ప్రభుత్వం ఫీఫ్ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ ఆర్. వి. ఎస్. రావు ఇక్కడకువచ్చి పొగాకు ఉత్పత్తిదారులకు అప్పులివ్వడానికగల అవకాశాలను పరిశీలించారు.

వీరి సందర్భంలో టంగుటూరు, కొప్పోలు, ఏడుగుండ్లపాడు, బాపట్ల, నిడమానూరు, వాసులుప్పలపాడు గ్రామాలకువెళ్లి రైతులతో చర్చలు జరిపారు. ఒంగోలులోజిల్లా మీ తెంపిరాదహెచ్చు వర్జీనియా పొగాకు 60,000 ఎకరాలలో పండుతుంది.

ఎకరాకు 200 రూ. చొప్పున ఒక్కొక్కరికి 2000 రూ. మించకుండా అప్పు ఇవ్వవచ్చునని విషయంలో ఈ అధికారులకు, రైతులకుమధ్య ఏకాభిప్రాయం కుదిరింది. ఇందులో సగం సగదుగాను, సగం ఎరువులు, బోగు రూపంలోను వుండాలన్నారు. అయితే ఈ అప్పు వసూలు విషయంలో రైతులు గ్రేడ్ చేసిన వర్జీనియా పొగాకును అమ్మకానికిగాను సహకార విక్రయసంఘాలకు పంపాలని అధికారులు ప్రతిపాదించగా అది తమ సరుకు విక్రయస్వేచ్ఛకు భంగమని రైతులు నిరాకరించారు. ఏదో ఒకరకమైన మరొక ఏర్పాటుద్వారా అప్పులు తీర్మానం చేయవచ్చునన్నారు.

త్రియుతులు కాళిదాసు శంకరయ్య, టి. చక్రపాణి రెడ్డి, సి. హెచ్. కోటయ్య, కె. రామలింగారెడ్డి చర్చల్లో పాల్గొన్నారు. తాటాకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. రామచంద్రారెడ్డి రైతుల వైఖరిని వివరించారు.

నవజీవన్ క్లబ్

పార్లమెంటు సభ్యుడు శ్రీ రొంబాల నారపరెడ్డి పెద కొత్తపల్లిలో నవజీవన్ క్లబ్‌కు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ నారపరెడ్డి ప్రసంగిస్తూ చీమకుర్తి-పెద కొత్తపల్లి రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసిందని, జిల్లా పరిషత్తు దీనికి త్వరలో తగిన చర్య తీసుకొనగలదన్నారు. శ్రీయుతులు అదిశేషు అభినందనాలు చెప్పారు.

మీ ఆహారములో అదనపు పోషణకు
వాటర్‌బరీస్
విటమిన్
కాంపౌండ్
(కేసరి రంగుగల లేబిలు)
- రక్తమును వృద్ధిచేస్తుంది
- ఆకలిని పుట్టిస్తుంది
- ధాతులవణముల నష్టమును భర్తీచేస్తుంది

కేసరి రంగు లేబిలు మరియు పీల్ ఫర్-ప్రూఫ్ మూత ఉన్నవా అని చూడండి

వార్నర్-లాంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో) యు.ఎస్.ఎ. లో కలుపబడినది



మీ కోర్కెలను నిజము చేసుకొనుటకు పొదుపు చేయాలంటే...

పొదుపుచేసిన చిన్న మొత్తముల మీద కూడ 4% పైగా వడ్డీ వస్తుందని తెలుసుకొనుటకు మీరు సంతోషిస్తారు. దానికి మీరు చేయవలసినదల్లా తెలివిగా బ్యాంక్ ఆఫ్ బరోడా సేవ్ వర్డిఫికేట్లలో పెట్టుబడి పెట్టడమేను! రు. 88.75తో మీరు మూడు సంవత్సరముల తరువాత డబ్బును పొందగలిగే ఒక రు. 100 వర్డిఫికేటును కొనగలరు. 5 సంవత్సరముల వర్డిఫికేటును కొనుటకు రు. 81 మాత్రమే చాలును. అంటే వడ్డీ రేటు 4½% అవుతుందన్నమాట! హెచ్చు తగ్గులతో నిమిత్తము లేకుండా యీ హెచ్చు రేటు వడ్డీ వస్తుందని గ్యారంటీ కంటె!

ప్రయాణము, స్వంత ఇల్లు, పిల్లల చదువు, వివాహములు వంటి అవసరములకు మీద నింపచేసే చిన్న మొత్తముతో బ్యాంక్ ఆఫ్ బరోడా వర్డిఫికేట్లను కొని ఎక్కువ లాభమును పొందండి. పూర్తి వివరములు మరియు విశ్వసనీయ సేవ మీ దగ్గరలోనున్న 'బ్యాంక్ ఆఫ్ బరోడా' ఆఫీసులో మీకు నిశ్చయముగా లభిస్తాయి!

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(1908 సంలో సంస్థాపితము)
హెడ్ ఆఫీసు: బరోడా

రోడ్డురవాణా సంస్థ సిబ్బంది ఇబ్బందులు

కృష్ణాజిల్లా జాతీయ సంఘ సమావేశంలో కాకాని ప్రభృతుల వివరణ

బందరు, ఏప్రిల్ 24: కృష్ణాజిల్లాలో బస్సు సర్వీసులను జాతీయం చేసి లోగడ సైజాం పరిపాలనా పద్ధతిలో పరిపాలించినందువల్ల రోడ్డు రవాణాసంస్థ సిబ్బందికి, ఆ సంస్థ అధికారులవల్ల ఇబ్బంది కలుగుతున్నదని కాకాని భావిస్తున్నట్టు కాసవసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం విమర్శించారు. స్థానికంగా ఎంతో పనితెలిసిన మెకానిక్‌లున్నా, వారికి అవకాశం ఇవ్వకపోవడానికి కారకులు కండక్టర్లు అని చెబితే అర్థం లేదన్నారు.

కృష్ణాజిల్లా రోడ్డురవాణాసంస్థ జాతీయ సిబ్బంది సంఘంవారు మొన్న రాత్రి ఇక్కడ తమకాళఖను ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ కాకాని వెంకటరత్నం దానిని ప్రారంభించారు.

బందరు బస్సు స్టాండులో జరిగిన ఈ సభలో శ్రీ కాకాని ప్రసంగిస్తూ కండక్టర్లు బస్సులపై సామాగ్రి చేర్చాలనడం ఏమంత సమంజసం కాదని, అవసరమైతే క్లీనర్సును ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా సిబ్బంది నిజాయితీగా ప్రవర్తించి సంఘాన్ని బలపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ అచ్యుతరామయ్య ప్రసంగిస్తూ సిబ్బంది రోజువారీ దినభత్యం ఇవ్వడంలో ఆలస్యం జరుగుతున్నదని, ఇది పనివారిలో నిరుత్సాహాన్ని పెంచుతున్నదని, దీని సంగతి అధికారులు శ్రద్ధగా ఆలోచించాలని చెప్పారు. బస్సులు పరిశుభ్రంగా వుంచేటట్టు చూడాలని, జాతీయం అంటే బస్సు ఎలావున్నా ప్రయాణికులను చేరవేయడమేనని అన్నారు. అన్ని విషయాల పరిశీలనకు ఒక కమిటీ నియామకం అవసరమని చెప్పారు.

స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ సి. రామచంద్రరావు ఆర్. టి. సి. సిబ్బందికి అన్నిశాఖల జీతాల్లోను తెలంగాణా, ఆంధ్ర వ్యత్యాసాలు కలవని, దీని పరిశీలనకు వాగ్దానాలు జరిగినా, ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదన్నారు. అధికారులు చెలాయించే అధికారాలు అన్యాయంగా వుంటున్నవని చెప్పారు. పేజికి పదినయాపైసలనే లెక్కపద్ధతివల్ల ఒక్కొక్క ప్రయాణికునికి రెండు మూడు టిక్కెట్లు ఇవ్వాల్సిన అవసరం ప్రయాణికులు ఎంతమందో చెప్పడం కష్టమైన స్థితి ఏర్పడిందన్నారు. బస్సులో రాబడి తగ్గినా కండక్టర్లను శిక్షిస్తున్నారని, ఇలా వీరుపడే బాధలు పెరిగిపోతున్నవని వివరించారు.

చివరకు శ్రీ మురారి వంకటేశ్వర శాస్త్రి కృతజ్ఞతలర్పించారు.

తెలంగాణానుంచి రప్పిస్తున్నారని ఆంధ్ర-తెలంగాణా పనివారల విషయంలో వ్యత్యాసాలు వున్నాయని, సిబ్బందిచేసే చిన్నతప్పులకు అధికారులు పెద్దశిక్షలు విధిస్తున్నారని కూడా చెప్పారు.

బందరు కాసవసభ్యులు డాక్టర్ కాళ్ల, బండి అచ్యుతరామయ్య ప్రసంగిస్తూ రోడ్డు రవాణాసంస్థకు నియమ నిబంధనలు లేకపోయినా పలకొంది రూపాయలు జీతం పుచ్చుకొనే అధికారులు మాత్రం ఇంతవరకూ కలరని విమర్శించారు. ఆర్. టి. సి.కి ఆదాయం రాకపోవడానికి కారకులు కండక్టర్లు అని చెబితే అర్థం లేదన్నారు.

కృష్ణాజిల్లా రోడ్డురవాణాసంస్థ జాతీయ సిబ్బంది సంఘంవారు మొన్న రాత్రి ఇక్కడ తమకాళఖను ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ కాకాని వెంకటరత్నం దానిని ప్రారంభించారు.

నెహ్రూ విధానాలవల్ల దేశం "దుస్థితి"

తిరుపతి బహిరంగసభలో రంగా, రామచంద్రారెడ్డి విమర్శ

తిరుపతి, ఏప్రిల్ 24: స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ నాయకత్వాన దేశం దివాళాస్థితికి వస్తున్నదని విమర్శించారు. పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. శేషాద్రినాయకులు స్వాగతం చెప్పారు. జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ టి. సి. రాజన్ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను కాదని ఎలా వ్యవహరిస్తున్నదీ వివరిస్తూ విమర్శించారు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి తన ప్రసంగంలో కాంగ్రెసు మీద ప్రజలకు అసంతృప్తి కలిగితే 1962 ఎన్నికల్లో దానిని గద్దెదింపడానికి అవకాశం వస్తుందన్నారు. కాసవసభలో స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ రాజగోపాల్ నాయుడు ఆంధ్ర కాంగ్రెసువివాదాలవల్ల ప్రజలకు కలుగుతున్న చిక్కులు చెప్పారు.

ఆచార్య రంగా తన ప్రసంగంలో సహకార వ్యవసాయ విధానంపై తాను ఏ విధంగా శ్రీ నెహ్రూతో వ్యతిరేకించింది, చివరకు కాంగ్రెసునుంచి వైదొలగింది వివరించారు. సోషలిజాన్ని రాజాజీ వ్యతిరేకించడమే దీని ఉద్దేశ్యమే ప్రారంభం కాలేదని, 1956లో నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండి సోషలిజాన్ని ప్రచారం చేసినప్పుడే రాజాజీ, పటేల్, రాజేంద్రబాబు ప్రభృతులు దానిని వ్యతిరేకించారన్నారు. 1962 ఎన్నికల్లో కాంగ్రెసు గెలుపొందితే ప్రజలమీద పన్నులభారం మరింత పెరుగుతుందని హెచ్చరించారు.

చివరకు శ్రీ వి. ఎం. గోవిందయ్య అభినందనాలు చెప్పారు. (స్వ.వి)

ప్రధాన ఎన్నికోద్యోగుల సమావేశం

మద్రాసు, ఏప్రిల్ 24: వివిధ రాష్ట్రాల ప్రధాన ఎన్నికోద్యోగులు 1962 సాధారణ ఎన్నికలు గూర్చి చర్చించేనిమిత్తము ఏప్రిల్ 28 నుండి మే 1 వరకు సైనిటాలీలో సమావేశమవుతారు.

రెంటిలో నొకటి - అసలైన ఇండియా కాఫీ, ప్రత్యేకంగా భారతమ్య మెరిగినవారికై తయారైనది. మరియు ఇతర సాంప్రదాయముల పనుసరింపగోరువారికై ప్రెంచి కాఫీ.

Stanes

PURE INDIAN COFFEE
STANES FRENCH

THE UNITED COFFEE SUPPLY COMPANY LIMITED, COIMBATORE.

పియర్స్
టాల్కమ్
సౌందర్యానికి ఉనికిపట్టు!



పియర్స్ వాసనచూడండి. ప్రత్యేకమైన కొత్త తరహాలో. సర్వదా మీదు దగ్గరే వుండాలనిపించే మరపురాని పరిమళం. పరిపూర్ణంగా రోజల్లా సుకుమారంగా వుంచి హాయిగొలిపే అల్కాలం పొడరే! మీ సౌందర్యాన్ని కాపాడే శుద్ధమైన, సౌమ్యమగు నిపుణితో కూడిన పియర్స్ పట్టును నిర్మించిన వారిచే తయారు చేయబడినది!

పియర్స్ ... సుందర వనితా సార్వప్రదాయిని

PTP. 3 R-X52 TL

ఉచితం శ్రేష్టమైన చిన్న తువ్వాలు

ఇంకా ఎక్కువ పియర్స్ బహుమానాలకోసం వేచియుండండి

PTP.3 (D)-X46 TL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S RadhaKrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2644 & 21747 Hyderabad: 5703.